జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ శనివారం 21 మార్చి 2026 సంపుటి : 01 సంచిక : 58 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## అధికార మార్పునకు కేరళ ప్రజలు సిద్ధం

- ఎన్నికల వేళ రాహుల్ గాంధీ
- త్వరలో కేరళలో అసెంబ్లీ ఎన్నికలు
- రాష్ట్ర ప్రజలనుద్దేశించి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పోస్ట్
- అధికార మార్పునకు కేరళ ఓటర్లు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యలు



## ఆన్‌లైన్ జూదానికి చెక్...

- మరో 300 యాప్‌లు, వెబ్‌సైట్లపై కేంద్రం వేటు
- 'ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా'ను కూడా ఏర్పాటు
- బ్లాక్ చేసిన వాటిలో ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌లు, రౌలెట్, స్లాట్స్ వంటివి అందించే ఆన్‌లైన్ క్యాసినోలు, బెట్టింగ్ ఎక్స్ఛేంజ్‌లు

# అకాల వర్షాలతో తీవ్ర పంట నష్టం



**కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమీక్ష**

**అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటల వివరాలు తెలుసుకున్న సీఎం**

**12 జిల్లాల్లో మొక్కజొన్న, వరి, మినపకు నష్టం**

**9 జిల్లాల్లో అరటి, బొప్పాయి, మిరప, మామిడి, బత్తాయి, నిమ్మకు పంటకు నష్టం**

**అమరావతి**

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, వడగళ్ల వానలతో వ్యవసాయ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఇప్పటి వరకు ఎన్ని ఎకరాల్లో ఏఏ పంటలు ఎంత మేర నష్టపోయామనే అంశం గురించి సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు గాలివానలు, వర్షాలు, వడగళ్ల కారణంగా దెబ్బతిన్న పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతన్నలను ఆదుకునేలా త్వరితగతిన చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులు సహా జిల్లా కలెక్టర్లమను ఆదేశించారు. అకాల వర్షాలతో పంట నష్టంపై జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అకాల వర్షాలతో సంభవించిన పంట నష్టంపై వరుసగా రెండో రోజూ సీఎం సమీక్ష చేసారు. భారీ గాలులు, అకాల వర్షాలు, వడగళ్లతో దెబ్బతిన్న పంటల వివరాలను తెలుసుకున్నారు. 12 జిల్లాల్లోని 42 మండలాల్లో 4,840 హెక్టార్లలో మొక్కజొన్న, 1,534 హెక్టార్లలో వరి, 310 హెక్టార్లలో మినుము పంటలకు నష్టం వాటిల్లిందని అధికారులు వివరించారు. వీటి విలువ రూ. 40 కోట్లుగా తేల్చారు. 9 జిల్లాల్లో 48 మండలాల్లో 1,301 హెక్టార్లలో అరటి, బొప్పాయి, మిరప, కూరగాయలు, మామిడి, ఆరెంజ్, నిమ్మ పంటలు దెబ్బతినట్టు అధికారులు వెల్లడించారు. ఉద్యాన పంటల నష్టం విలువ రూ. 23 కోట్లుగా - మిగతా3లో




## ఇండస్ట్రియల్ డీజిల్ ధరల మోత...

- లీటర్ పై ఏకంగా రూ.22 పెంపు
- ఈ పెంపుతో లీటరు ఇండస్ట్రియల్ డీజిల్ ధర రూ.87.57 నుంచి రూ.109.59కి చేరింది.
- ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) కూడా తన ధరలను సవరించింది
- ఈ భారం పరోక్షంగా రవాణా, ఇతర వ్యాపార కార్యకలాపాలపై పడి చివరికి నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తుంది

## ఆందోళనతో ఎల్‌పీజీ బుకింగ్స్ చేసుకోవడం తగ్గిపోయింది



- దేశవ్యాప్తంగా సరిపడా స్టాక్ : కేంద్రం
- గురువారం కేవలం 55 లక్షల ఎల్‌పీజీ సిలిండర్ల బుకింగ్
- ప్రీమియం కేటగిరీ పెట్రోలు ధరల పెంపు ఎల్‌పీజీ ఉత్పత్తిని 40 శాతానికిపైగా పెంచాం
- కేంద్రం కీలక వ్యాఖ్యలు

# ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదు

- ఎల్పీజీ సమస్య తలెత్తకుండా చూడాలి
- విద్యాసంస్థలు, ఆలయాలకు ప్రాధాన్యతమివ్వాలి: సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో ఎల్పీజీ సిలిండర్ల సరఫరాపై సీఎం చంద్రబాబు సమీక్ష
- గ్యాస్ సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచన
- ఇండక్షన్ స్టవ్‌లు, పీఎన్‌జీ, ఈవీ, ఇతర మార్గాలపై దృష్టి పెట్టాలని వెల్లడి



**అమరావతి**

రాష్ట్రంలో ఎల్పీజీ సిలిండర్ల సరఫరాకు అంతరాయం రానివ్వొద్దని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉండవల్లి సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎల్పీజీ సరఫరాపై సమీక్షించారు. ఇరాన్ -- ఇజ్రాయిల్, అమెరికా మధ్య మరి కొన్నాళ్లు యుద్ధం కొనసాగితే ఎల్పీజీ గ్లోబల్ సప్లయ్ చైన్ దెబ్బతినే అవకాశం ఉందని, ఆ సంక్షోభాన్ని ఎదుర్కొనేలా రాష్ట్రంలో సమర్థవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఎక్కడా ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరాకు అంతరాయం రానివ్వకుండా చూడాలని సూచించారు. గ్రామీణ - గిరిజన ప్రాంతాలు, విద్యాసంస్థలు, ఆలయాలు, అన్న క్యాంటీన్లు, అంగన్వాడీలకు గ్యాస్ డెలివరీలో ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఇండక్షన్ స్టవ్‌లు, పీఎన్జీ వంటి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎరువులు, పెట్రోల్, డీజిల్‌కు లోటు - మిగతా3లో

# మంత్రి మనోహర్‌తో హోటల్స్ అసోసియేషన్ జేఏసీ భేటీ

**గ్యాస్ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి**

**గ్యాస్ సిలిండర్ల కొరతపై హోటల్స్ అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ ప్రతినిధులు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో భేటీ**

**సానుకూలంగా స్పందించి గ్యాస్ సరఫరాను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని హామీ**




**అమరావతి**

రాష్ట్రంలో నెలకొన్న కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరతపై హోటల్స్ అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ ప్రతినిధులు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్?తో భేటీ అయ్యారు. విజయవాడలోని రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్యాలయంలో సమావేశమై పరిస్థితులను వివరించారు. హోటళ్లు, రెస్టారెంట్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి మనోహర్ సానుకూలంగా స్పందించి గ్యాస్ సరఫరాను - మిగతా3లో



## బెంగాల్ ప్రజలకు దీదీ 10 హామీలు

- టీఎంసీ మేనిఫెస్టోను విడుదల చేసిన మమతా బెనర్జీ
- బెంగాల్ ఎన్నికలు 2026 - టీఎంసీ మేనిఫెస్టోలోని 10 హామీలివే!

## ఇప్పుడు జరుగుతున్న యుద్ధాన్ని భారత్ ఆపగలదు

- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్
- ప్రపంచంలో పెరుగుతున్న అస్థిరత, ఘర్షణల నేపథ్యంలో శాంతి కోసం ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయి
- ప్రస్తుతం అంతర్జాతీయ వ్యవహారాల్లో 'బలవంతుడిదే రాజ్యం' అనే నీతి నడుస్తోంది



# ఏప్రిల్ 2తో ముగియనున్న సర్పంచ్‌ల పదవీల కాలం




**విజయవాడ :** రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీకాలం ఏప్రిల్ 2తో ముగియనున్నది. ఈ నేపథ్యంలో గ్రామ పాలనపై ఆసక్తికర పరిస్థితులు నెలకొంటున్నాయి. గ్రామ పంచాయతీల నిర్వహణ ఎలా ఉండబోతుందన్న దానిపై స్పష్టత కోసం ప్రజలు, స్థానిక నాయకులు ఎదురు చూస్తున్నారు. 2019లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది సర్పంచ్‌లు ఎన్నికయ్యారు. అభివృద్ధి కార్యక్రమాల అమలు, మౌలిక వసతుల కల్పన, కేంద్ర?రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం వంటి బాధ్యతలను ఈ ఐదేళ్లలో నిర్వర్తించారు. రహదారులు, తాగునీటి పథకాలు, పారిశుధ్య కార్యక్రమాలు, వీధి దీపాల ఏర్పాటు, చెత్త నిర్వహణ వంటి అంశాల్లో కొంతమేర అభివృద్ధి కనిపించినప్పటికీ, నిధుల కొరత, అధికార పరిమితులు, వివిధ శాఖల మధ్య సమన్వయం లోపం వంటి సమస్యలు కూడా ఎదురయ్యాయని పలువురు సర్పంచ్‌లు చెబుతున్నారు.పదవీకాలం ముగిసే సమయానికి గ్రామాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోయే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే ప్రారంభమైన పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అధికారులు భావిస్తున్నారు. కొత్త ఎన్నికలు జరిగే వరకు పెద్దస్థాయి అభివృద్ధి పనులు ప్రారంభం కాకపోవచ్చని తెలుస్తోంది.సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన తర్వాత పంచాయతీల పరిపాలన కొనసాగించడానికి ప్రభు త్వం తాత్కాలిక ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. సాధారణంగా ఇటువంటి పరిస్థితుల్లో పంచాయతీ కార్యదర్శులు లేదా మండల స్థాయి అధికారులకు ప్రత్యేక అధికారాలు ఇచ్చి పరిపాలన కొనసాగించే విధానం అమలులో ఉంటుంది. ఈసారి కూడా అలాంటి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి.సర్పంచ్‌ల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయ వాతావరణం మళ్లీ వేడెక్కుతోంది. కొత్త ఎన్నికలపై స్థానికంగా చర్చలు మొదలయ్యాయి. పలు గ్రామాల్లో ఇప్పటికే కొత్త అభ్యర్థుల పేర్లు వినిపిస్తున్నాయి. యువత, మహిళలు కూడా ఈసారి పోటీకి ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. గ్రామాల్లో స్థానిక రాజకీయ సమీకరణాలు, సామాజిక వర్గాల ప్రాధాన్యత, పార్టీ అనుబంధాలు వంటి అంశాలు కూడా రాబోయే ఎన్నికల్లో కీలకంగా మారే అవకాశం ఉంది.తమ పదవీకాలంలో గ్రామాభివృద్ధికి కృషి చేశామని చాలా మంది సర్పంచ్‌లు చెబుతున్నారు. అయితే నిధుల కొరత వల్ల అనుకున్నంత అభివృద్ధి చేయలేకపోయామని కొందరు పేర్కొంటున్నారు. కేంద్రం నుంచి వచ్చే పంచాయతీ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులు సమయానికి అందకపోవడం కూడా సమస్యగా మారిందని అంటున్నారు. కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు తమ వ్యక్తిగత నిధులతో కూడా అభివృద్ధి పనులు చేపట్టాల్సి వచ్చిందని చెబుతున్నారు.సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లో కొత్త రాజకీయ సమీకరణాలు ఏర్పడే అవకాశముంది. పలు గ్రామాల్లో యువ నాయకులు, సామాజిక కార్యకర్తలు స్థానిక పాలనలోకి రావాలని ఆసక్తి చూపుతున్నారు. అదే సమయంలో ఇప్పటికే ఉన్న నాయకులు మళ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు గ్రామాభివృద్ధికి కొత్త దిశ చూపాలని ప్రజలు ఆశిస్తున్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరచడం, పారదర్శక పాలన అందించడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం వంటి అంశాల్లో కొత్త నాయకత్వం కీలక పాత్ర పోషించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఏప్రిల్ 2తో సర్పంచ్‌ల పదవీకాలం ముగియనుండగా, గ్రామ పంచాయతీ పరిపాలనపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయం కీలకంగా మారింది. కొత్త ఎన్నికల షెడ్యూల్‌పై స్పష్టత వచ్చిన తర్వాత గ్రామాల్లో రాజకీయ చైతన్యం మరింత పెరిగే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. గ్రామ స్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థకు కీలకమైన పంచాయతీ రాజ్ వ్యవస్థలో ఈ మార్పులు రాబోయే రోజుల్లో గ్రామ రాజకీయాలపై ప్రభావం చూపనున్నాయి.

# మహేష్‌పై వేటుకు రంగం సిద్ధం..



**విజయవాడ :** తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఇంటికే అన్న పేరుంది. డ్రగ్స్ వివాదంలో చిక్కుకున్న పుట్టా మహేష్ యాదవ్ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరి చూస్తుంటే, ఆయన రాజకీయ భవిష్యత్తుపై క్లారిటీ వచ్చేసింది. "పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టే వాళ్లను మోయాలా?" అంటూ బాబు వేసిన ప్రశ్న.. మహేష్‌పై వేటుకు రంగం సిద్ధమైందనేదానికి నిదర్శనంతిరుపతి జిల్లా నేతతో జరిగిన భేటీలో చంద్రబాబు ఆవేశం కట్టలు తెంచుకుంది. సాధారణంగా ఇలాంటి వ్యక్తిగత ఆరోపణలు వచ్చినప్పుడు ఆచి తూచి స్పందించే బాబు, ఈసారి మాత్రం ఏకంగా "పార్టీకి వెళ్లాల్సిన అవసరం ఏమొచ్చింది? డ్రగ్స్ తీసుకోవడం ఏంటి?" అని నిలదీశారు. పుట్టా మహేష్ వ్యవహారం కేవలం ఒక వ్యక్తి పొరపాటు కాదని, అది ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించే అంశమని అధిష్టానం భావిస్తోంది.పుట్టా సుధాకర్ యాదవ్ వంటి విధేయుడైన నేతకు తనయుడిగా, యనమల రామకృష్ణుడు వంటి దిగ్గజానికి అల్లుడిగా మహేష్‌కు పార్టీలో రెడ్ కార్పెట్ పరిచారు. కానీ, ఆ గౌరవాన్ని కాపాడుకోవడంలో ఆయన విఫలమయ్యారు. కుటుంబ నేపథ్యం చూసి అవకాశం ఇచ్చాం, కానీ దాన్ని దుర్వినియోగం చేశారన్న బాబు మాటలు.. వారసత్వ రాజకీయం ఇకపై షీల్డ్‌లా పనిచేయదని స్పష్టం చేస్తున్నాయి. గతంలో కూడా తప్పు చేసిన వారిని ఉపేక్షించలేదని గుర్తు చేస్తూ, ఇప్పుడు కూడా అదే కఠిన ఫార్ములాను అమలు చేసేందుకు బాబు మొగ్గు చూపుతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ కల్చర్‌పై యుద్ధం ప్రకటిస్తున్న తరుణంలో, సొంత పార్టీ నేతే ఆ ఆరోపణల్లో ఉండటం బాబుకు రాజకీయంగా ఇబ్బందికరంగా మారింది. అందుకే, ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా ముందే సర్జరీ చేసేయాలని అధిష్టానం భావిస్తోంది. పార్టీ నుంచి సస్పెండ్ చేయడం లేదా షోకాజ్ నోటీసులతో మొదలుపెట్టి, శాశ్వతంగా పక్కన పెట్టేలా స్కెచ్ సిద్ధమైందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.పుట్టా మహేష్ పై తీసుకోబోయే చర్య కేవలం ఆయనకు మాత్రమే పరిమితం కాదు. పార్టీ ముసుగులో విచ్చలవిడిగా ప్రవర్తించే మిగిలిన యువ నేతలకు ఇదొక హెచ్చరిక. పార్టీ క్రమశిక్షణ రేఖ దాటితే కుటుంబంతో సంబంధం లేకుండా బహిష్కరణ తప్పదని ఈ ఘటనతో బాబు నిరూపించబోతున్నారని సమాచారం.మొత్తానికి పుట్టా మహేష్ వ్యవహారం టీడీపీలో ఒక పెద్ద కుదుపుకు దారితీసింది. ఇప్పటికే అధిష్టానం ఒక నిర్ణయానికి వచ్చేసిందని, అధికారికంగా వేటు వేయడమే తరువాయి అని తెలుస్తోంది. తండ్రి సుధాకర్ యాదవ్ వారసత్వాన్ని నిలబెట్టాల్సింది పోయి, డ్రగ్స్ వివాదంతో రాజకీయ సమాధిని తవ్వుకున్నారన్న విమర్శలు సొంత నియోజకవర్గంలోనే వినబడుతున్నాయి.

# వెయ్యికాయలకు రూ. 13వేలు నుంచి రూ.14 వేలే



**కాకినాడ :** కేరళను తలపించే కొబ్బరి అందాలు కోనసీమకు సొంతం.. ఉద్యాన పంటల్లో రైతులకు కొబ్బరి ఆదాయమే అధికం.. అయితే ఇప్పుడు మిడిల్ ఈస్ట్‌లో జరుగుతోన్న యుద్ధం కోనసీమ కొబ్బరికి కాస్త గడ్డుకాలంగా మారింది.. ప్రతీ రోజూ టన్నుల కొద్దీ కొబ్బరి స్వదేశీ మార్కెట్ కే కాక ఇతర దేశాలకు ఎగుమతి అయ్యే కోనసీమ కొబ్బరి అమాంతంగా నిలిచిపోయాయి.. యుద్ధం ప్రభావంతో చెన్నై పోర్టుల్లో కొబ్బరి కంటైనర్లు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో ఉత్పత్తి పెరిగి ఎగుమతులు లేక ధరలు పతనం అయ్యాయం టున్నారు కొబ్బరి రైతులు.. రంజాన్ తో గల్ఫ్ దేశాలకు ఎగుమతులు చేసి లాభాలు సంపాదిద్దామనుకున్న తరుణంలో యుద్ధమేఘాలు కొబ్బరి రైతులపై నీళ్లు చల్లాయంటున్నారు. గతంతో పోలిస్తే గల్ఫ్ దేశాలకు దక్షిణాది రాష్ట్రాల నుంచి కొబ్బరి ఎగుమతులు గణనీయంగా పెరిగాయని కొబ్బరి వ్యా పారులు చెబుతున్నారు. తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుంచి కొబ్బరి ఎగుమతులు పెద్ద ఎత్తున జరుగుతోండగా కోనసీమ ప్రాంతం నుంచి కూడా తగ్గట్టుగానే ఎగుమతులుం టున్నాయంటున్నారు.. ప్రస్తుతం రంజాన్ మాసం కావడంతో గల్ఫ్ దేశాల్లో కొబ్బరికి బాగా డిమాండ్ ఏర్పడింది. గల్ఫ్ దేశాల్లో రంజాన్ సందర్భంగా సాంప్రదాయ వంటకాల్లో కొబ్బరిని ఎక్కవుగా వాడుతుంటారని, దీంతోపాటు ఆదేశ సౌందర్య, ఇతరాత్ర తయారీ సామాగ్రిలో కొబ్బరి వినియోగం బాగా పెరిగిందంటున్నారు. ఈ నేపథ్యంలోనే సౌదీ అరేబియా, కువైట్, ఒమన్, దుబాయ్, ఇరాన్, ఖతార్ దేశాలకు కొబ్బరి ఎగుమతులు జరుగుతుండగా రంజాన్ నేపథ్యంలోనే ఆ దేశాలకు కొబ్బరి ఎగుమతులు చేసేందుకు అంతా సిద్ధం చేశారు. అయితే ఎగుమతి అయిన సరుకు పోర్టుల్లోని కంటెయినర్లలోనే చిక్కుకుపోయిన పరిస్థితి ఏర్పడిందంటు న్నారు.. ప్రస్తుతం వెయ్యికాయలకు రూ. 13వేలు నుంచి రూ.14 వేలు ఉంది.. గతేడాది సెప్టెంబర్ నుంచి నవంబర్, డిసెంబర్ నెలల్లో రికార్డు స్థాయిలో రైతులు లాభాలు పొందారు.. వెయ్యికాయకు రూ. 27 వేలు వరకు ధర పలికింది.. కురిడీ కాయ గతంలో రూ. 30 వేలు నుంచి రూ. 35 వేలు వరకు వెళ్లింది..కానీ ఇప్పుడు రూ. 26 వేలు నుంచి రూ. 29 వేలు వరకు నడుస్తోంది.. రంజాన్ మాసంలో విదేశాలకు ఎగుమతులయ్యే సరుకుకు ఆశాజనకంగా లాభాలు ఆర్జించవచ్చని చూసిన రైతులకు, వ్యాపారులకు ఇరాన్ ఇజ్రాయేల్, అమె రికా యుద్ధం బాగా దెబ్బకొంటిందంటున్నారు. ఇక శ్రీరామనవమికి దేశవ్యాప్తంగా కొబ్బరికి డిమాండ్ ఉంటుందనుకున్న రైతులకు ఇది కూడా ఊరట నివ్వని పరిస్థితి కనిపిస్తోంది.. నవమి తొమ్మిది రోజుల పాటు కొబ్బరికి డిమాండ్ ఉండగా అయితే ఉత్పత్తి బాగా పెరిగిపోవడంతో డిమాండ్ తగ్గింది..ప్రస్తుతం మిడిల్ ఈస్ట్ దేశాలైన గల్ఫ్ ఏడు దేశాల్లో యుద్ధ వాతావరణంతో నిండిపోయింది.. ఇరాన్‌పై ఇజ్రాయేల్, అమెరికా సేనలు విరుచకుపడుతున్నాయి.. మరో పక్క దుబాయ్, కువైట్, సౌదీ అరేబియా, ఒమాన్, బెహ్రాయిన్ దేశాలపై ఇరాన్ డ్రోన్లతో దాడులు చేస్తుంది.. ఈ పరిస్థితుల నేపథ్యంలో ముంబయి, చెన్నై, తూత్తుకూడి పోర్టుల్లోనే కొబ్బరి కాయలతో కంటెయినర్లు నిలిచిపోయాయని అంబాజీపేట కొబ్బరి మార్కెట్‌కు సంబందించిన కొబ్బరి రైతులు చెబుతున్నారు. యుద్ధం ఎప్పుడు ముగు స్తుందో.. ఆయా దేశాలకు ఎగుమతులు ఎప్పుడు ప్రారంభమవు తాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందంటున్నారు. ఈ నేప థ్యంలో ఆయా ఓడరేవుల్లో ఉన్న సరకును స్థానికంగా తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, ధరల పతనంతో తీవ్రంగా నష్టపోతున్నామంటున్నారు.. ఇదిలా ఉంటే యుద్ధ ప్రభావాన్ని చూపుతున్న వ్యాపారులు మరింత తక్కువ ధరలకే కొనుగోలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు..

## అకాల వర్షాలతో తీవ్ర పంట నష్టం

-మొదటిపేజీ తరువాయి

అంచనా వేశారు. ఇప్పటివరకు వేసిన అంచనాల ప్రకారం అన్ని పంటలకు కలిపి మొత్తం నష్టం రూ.63 కోట్లుగా అధికారులు లెక్క తేల్చారు. పూర్తి స్థాయి నష్టం అంచనాలను సోమవారంకల్లా సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు.

**ఉద్యాన పంటలకు నష్టం**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో మంగళ, బుధవారాల్లో కురిసిన వడగండ్ల వర్షానికి గాలి తోడవడంతో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. అనంతపురం జిల్లాలో 63 ఎకరాల్లో, శ్రీసత్యసాయి జిల్లాలో 405 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. పలుచోట్ల అరటి నేలకొరిగింది. శ్రీసత్యసాయి జిల్లాలో 245 ఎకరాల్లో మామిడి పిందె రాలింది. చీనీ 75 ఎకరాలు, అరటి 94, మునగ 32 ఎకరాల్లో దెబ్బతిన్నట్లు అధికారుల ప్రాథమికంగా అంచనా వేశారు.

**వేల ఎకరాల్లో పంట నష్టం**

నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలంలో కురిసిన వడగండ్ల వాన రైతులను నిలువునా ముంచింది. వరి, పత్తి, ఇతర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మండలంలోని కొన్ని గ్రామాల్లో కురిసిన ఆకాల వర్షానికి సుమారు 2300 ఎకరాల్లో వరి, 350 ఎకరాల్లో పత్తి పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. పంట చేతికి వచ్చే సమయానికి ఆకాల వర్షం రావడంతో పూర్తిగా నష్టపోయామని అన్నదాతలు కంటతడి పెట్టుకున్నారు. ప్రభుత్వమే తమకు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదు

-మొదటిపేజీ తరువాయి

రానివ్వకుండా కేంద్రంతో సంప్రదింపులు జరపాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు.

**ఎల్పీజీ సరఫరాపై కేంద్రంతో మాట్లాడాం**

రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సరఫరా, కొరతపై ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తున్నారని, ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ కింద గ్యాస్‌ను చేర్చిన తర్వాత బుకింగ్స్ ఒక్కసారిగా పెరిగాయని ఈ నెల 14న రాష్ట్రవ్యాప్తంగా 3.54 లక్షల బుకింగ్స్ నమోదు కాగా, ప్రస్తుతం ఆ సంఖ్య 2.96 లక్షలకు తగ్గిందని ప్రజల్లో అవగాహన పెరుగుతోందని అన్నారు. ప్రస్తుతం బుక్ చేసుకున్న 2.96 లక్షల మందిలో ఇప్పటికే 2.72 లక్షల మందికి గ్యాస్ డెలివరీ పూర్తయిందని తెలిపారు.

హార్మూజ్ జలసంధి వద్ద యుద్ధ ఉద్రిక్తతల వల్ల విశాఖపట్నానికి ఈ నెల 21న రావాల్సిన గ్యాస్ నౌక, 26వ తేదీన చేరుకోనుందని కేంద్రం సమాచారం ఇచ్చిందన్నారు. అప్పటి వరకు ఎటువంటి అంతరాయం లేకుండా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు చర్యలు తీసుకుంటున్నాయన్నారు. భవిష్యత్తులో ఈ తరహా సంక్షోభాలు ఎదుర్కోవడానికి పైప్డ్ నేచురల్ గ్యాస్ వాడకం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పట్టణ ప్రాంతాల్లో సిలిండర్ల నుంచి పీఎన్‌జీకి మారేలా కొత్త పాలసీని సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు. సుమారు 2.60 లక్షల మందికి తక్షణమే ఈ కనెక్షన్లు ఇచ్చేలా నివేదిక సిద్ధమవుతోందన్నారు. రాష్ట్రంలో 12 ఏళ్ల క్రితమే కిరోసిన్ సరఫరా నిలిపివేసినప్పటికీ, ప్రస్తుత గ్యాస్ కష్టాల దృష్ట్యా కేంద్రం 2800 కిలో లీటర్ల కిరోసిన్‌ను కేటాయించిందని వచ్చే సోమవారం నుంచి గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో లీటరు చొప్పున కిరోసిన్ పంపిణీ చేయాలని భావిస్తున్నామని తెలిపారు. గ్యాస్ సిలిండర్లను దారిమళ్లించే ఏజెన్సీలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని ఇప్పటికే నిబంధనలు ఉల్లంఘించిన 9 ఏజెన్సీలపై చర్యలు తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు. డొమెస్టిక్ సిలిండర్లను కమర్షియల్ అవసరాలకు వాడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రస్తుతం పరీక్షల సమయం కావడంతో విద్యా సంస్థలు, హాస్టళ్లు, ఆసుపత్రులు, అన్న క్యాంటీన్లకు గ్యాస్ సరఫరాలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని జాయింట్ కలెక్టర్లకు ఎస్వోపీ జారీ చేశామని మంత్రి నాదెండ్ల అన్నారు.

## మంత్రి మనోహర్‌తో హోటల్స్ అసోసియేషన్ జేఏసీ భేటీ




-మొదటిపేజీ తరువాయి

మెరుగుపరిచేందుకు తమవంతు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా కమర్షియల్ గ్యాస్ కొరత కారణంగా హోటల్ రంగం తీవ్ర ఇబ్బందుల్లో ఉంది. బ్లాక్ మార్కెట్‌లో సిలిండర్ ధర 5 నుంచి 6 వేల రూపాయల వరకు పలుకుతోందని ఐకాస ఆర్వీ స్వామి, రమణ తదితరులు మంత్రి మనోహర్‌కు వివరించారు. రాష్ట్రానికి కమర్షియల్ గ్యాస్ కోటాను 4,500 మెట్రిక్ టన్నుల నుంచి 5,200 మెట్రిక్ టన్నులకు పెంచినట్లు మంత్రి మనోహర్ వెల్లడించారు. సివిల్ సప్లైస్ సెక్రటరీ సౌరభ్ గౌర్ ప్రస్తుతం దిల్లీలోనే ఉండి ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. వేసవి సెలవుల కారణంగా స్కూళ్లు, కాలేజీలు క్లోజ్ అవుతున్నందున, ఆ కోటాను హోటళ్లకు డైవర్ట్ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే పీఎన్?జీ పైప్‌లైన్ పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రతి హోటల్ అవసరాలను గుర్తించి తగినంత సరఫరా జరిగేలా జాయింట్ కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సరఫరా, కొరతపై ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తున్నారని, ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ కింద గ్యాస్‌ను చేర్చిన తర్వాత బుకింగ్స్ ఒక్కసారిగా పెరిగాయని ఈ నెల 14న రాష్ట్రవ్యాప్తంగా 3.54 లక్షల బుకింగ్స్ నమోదు కాగా, ప్రస్తుతం ఆ సంఖ్య 2.96 లక్షలకు తగ్గిందని ప్రజల్లో అవగాహన పెరుగుతోందని అన్నారు. ప్రస్తుతం బుక్ చేసుకున్న 2.96 లక్షల మందిలో ఇప్పటికే 2.72 లక్షల మందికి గ్యాస్ డెలివరీ పూర్తయిందని తెలిపారు.

లీటరు చొప్పున కిరోసిన్ పంపిణీ

హార్మూజ్ జలసంధి వద్ద యుద్ధ ఉద్రిక్తతల వల్ల విశాఖపట్నానికి ఈ నెల 21న రావాల్సిన గ్యాస్ నౌక, 26వ తేదీన చేరుకోనుందని కేంద్రం సమాచారం ఇచ్చిందన్నారు. అప్పటి వరకు ఎటువంటి అంతరాయం లేకుండా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు చర్యలు తీసుకుంటున్నాయన్నారు. భవిష్యత్తులో ఈ తరహా సంక్షోభాలు ఎదుర్కోవడానికి పైప్డ్ నేచురల్ గ్యాస్ వాడకం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పట్టణ ప్రాంతాల్లో సిలిండర్ల నుంచి పీఎన్‌జీకి మారేలా కొత్త పాలసీని సోమవారం సాయంత్రానికి సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు. సుమారు 2.60 లక్షల మందికి తక్షణమే ఈ కనెక్షన్లు ఇచ్చేలా నివేదిక సిద్ధమవుతోందన్నారు. రాష్ట్రంలో 12 ఏళ్ల క్రితమే కిరోసిన్ సరఫరా నిలిపివేసినప్పటికీ, ప్రస్తుత గ్యాస్ కష్టాల దృష్ట్యా కేంద్రం 2800 కిలో లీటర్ల కిరోసిన్‌ను కేటాయించిందని వచ్చే సోమవారం నుంచి గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో లీటరు చొప్పున కిరోసిన్ పంపిణీ చేయాలని భావిస్తున్నామని తెలిపారు. గ్యాస్ సిలిండర్లను దారిమళ్లించే ఏజెన్సీలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని ఇప్పటికే నిబంధనలు ఉల్లంఘించిన 9 ఏజెన్సీలపై చర్యలు తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు. డొమెస్టిక్ సిలిండర్లను కమర్షియల్ అవసరాలకు వాడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రస్తుతం పరీక్షల సమయం కావడంతో విద్యా సంస్థలు, హాస్టళ్లు, ఆసుపత్రులు, అన్నా క్యాంటీన్లకు గ్యాస్ సరఫరాలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని జాయింట్ కలెక్టర్లకు ఎస్వోపీ జారీ చేశామన్నారు.

# మనిషికి మనశ్శాంతి కరువవడానికి కారణం ఎక్కడలేని మన కోరికలే...



**మార్చి 19: ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్:** ఆశ ఉండాలి తప్పులేదు కానీ ,అది మరి అత్యాశ కాకూడదు..మన దగ్గర ఉన్న వాటితో సరిపెట్టుకుంటే ప్రతి చోటూ స్వర్గమే..లేనిదాని కోసం ఆరాటపడుతూ వేసే ప్రతి అడుగూ నరకమే..పైగా నిన్ను తప్పు చేసే దిశగా నీ మనసును ప్రేరేపిస్తుంది...ఒక్కోసారి మన నిజాయితీ,ధైర్యం,తెలివితేటలు ఇవేవీ మనల్ని గెలిపించలేన్నప్పుడు ఓర్పు-సహనం మాత్రమే మనల్ని గెలిపించగలవు..నీకున్నదాంట్లోనే సంతృప్తి పడు జీవితం ప్రశాంతంగా ఉంటుంది... మనం చేసిన మంచి పనిని అందరూ స్వీకరించకపోయినా,అవసరము-అర్హత ఉన్నవాళ్లు స్వీకరిస్తారు..నీ యొక్క గొప్పతనం ఈరోజు తెలియకున్నా ఏదో ఒక రోజు ఈ సమాజానికి తెలియ వస్తుంది.. తొందరెందుకు...మన దగ్గర ఏముంది అనే ఆలోచన కంటే మన కోసం ఎవరున్నారు అనే ఆలోచన నిజంగా కోటి కష్టాలను కూడా మరచిపోయేలా చేస్తుంది...ఆత్మాభిమానం ఫణంగా పెట్టి ఎవరికి దగ్గరగా కాకు మన ఆత్మాభిమానం మనకు ముఖ్యం..అది ఎపుడూ అందనంత ఎత్తులో ఉండాలి...ఎవరో ఒకరు చులకన చేసారు అని నీవు చతికిలబడకు వారెవరు నా జీవితాన్ని ప్రశ్నించడానికి అని తలెత్తుకొని గర్వంగా జీవించు..ఎవరి స్థాయి వారిదే..నీ స్థాయి నీదే..నీవు నీవే నీలా మరొకరు ఉండరు...

## పరాభవ నామ సంవత్సరం చైత్ర మాసం. శుద్ధ నవమి 27-03-2026 శుక్రవారం రోజున శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించ బడును .

**బనగానపల్లె ( కోవెలకుంట్ల) ప్రజా జ్యోతి మార్చి 20 :**



శ్రీ కాళికా మాత నాగలింగేశ్వర స్వామి దేవస్థానం మరియు
శ్రీ రామాలయం, రంగరాజుపేట, కోవెలకుంట్ల
శ్రీ సీతారాముల వారి దివ్య కళ్యాణ మహోత్సవం
శ్రీ కాళికా మాత నాగలింగేశ్వర స్వామి దేవస్థానం నందు 27-03-2026, పరాభవ నామ సంవత్సరం, చైత్ర మాసం, శుద్ధ నవమి, శుక్రవారం
రోజున శ్రీ సీతా రాముల వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడును.
కళ్యాణ సమయంలో ముత్యాల తలంబ్రాలు భక్తులు అందరూ సమర్పించి స్వామి అమ్మవారి అనుగ్రహం పొందగలరు.
కళ్యాణ మహోత్సవం అనంతరం
అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించబడును.
సాయంత్రం
శ్రీ సీతారాముల పల్లకి సేవ -- గ్రామోత్సవం జరుగును.
భక్తులు అందరూ ఈ పుణ్యకార్యక్రమంలో పాల్గొని
శ్రీ సీతారాముల వారి కృపాకటాక్షాలు పొందగలరని మనవి.

**విగ్రహ దాతలు:**
శ్రీమతి వీ.భారతి -శ్రీ డా. నాగేంద్ర
శ్రీమతి లక్ష్మి భాయ్ -శ్రీ రాఘవేంద్ర నాయక్

**కల్యాణ దంపతులు :**
1.శ్రీమతి శశికళ
శ్రీ L. మునిస్వామి ఆచారి
గోత్రం : విశ్వావసు
2.శ్రీమతి ఆదిలక్ష్మి
శ్రీ. ఎ. గురువాయ్యాచారి
గోత్రం :సనాతన
3. శ్రీమతి వడ్డారపు లలిత.
శ్రీ వడ్డారపు భాస్కర్
గోత్రం: సోమకుల
4.శ్రీమతి నాగేశ్వరమ్మ
శ్రీ రఘు రామయ్యఆచారి
గోత్రం:సనాతన

ఇట్లు
శ్రీ టి. రాఘవాచార్యులు
M.Sc (Computer Science)
9985136942
ప్రధాన అర్చకులు
శ్రీ యన్. ఉమాకాంతాచార్యులు
అర్చకులు

**ఆహ్వానించువారు:** శ్రీ కాళికా మాత నాగలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ, రంగరాజు పేట భక్త బృందం,విశ్వబ్రాహ్మణ సంఘం కోవెలకుంట్ల

# యువత పోటీ పరీక్షలకు సిద్ధం కండి..

### ఉగాది కానుక జాబ్ క్యాలెండర్ విడుదల - టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ గడ్డం రామకృష్ణారెడ్డి గారు



**బనగానపల్లె( ప్రతినిధి)ప్రజా జ్యోతి మార్చి 20 :**యువకులంతా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని,20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన నేపథ్యంలో గురువారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే 20 నెలలోనే 6,28,347 ఉద్యోగాలను యువతకు అందించడం జరిగిందన్నారు పరాభవ నామ సంవత్సరం కానుక భారీగా ఉద్యోగ కల్పనకు శ్రీకారం చుట్టిందని, రాష్ట్రంలోని యువతకు బంగారు భవిష్యత్ అందించేందుకు ఈ జాబ్ క్యాలెండర్ ప్రకటించిందని తెలిపారు.- శాఖల వారీగా భారీ నోటిఫికేషన్లు.. జాబ్ క్యాలెండర్ లో ప్రధానంగా విద్య,పోలీసు శాఖలకు పెద్దపీట వేయడం జరిగిందని,కూటమి ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీని ప్రకటించి భారీగా టీచర్ పోస్టులను భర్తీ చేసిందని... నేడు మరోసారి డీఎస్సీని, జూనియర్‌లెక్చరర్ పోస్టుల కోసం 3 వేల ఖాళీలను కేటాయించిందన్నారు. ఉన్నత విద్యను బలోపేతం చేసే దిశగా వివిధ యూనివర్సిటీల్ లో ఖాళీగా ఉన్న 1500 ఆధ్యాపక పోస్టులను భర్తీ చేస్తుందని, పరిపాలన విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల కోసం దాదాపు 600 పోస్టులతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం 1000 పోలీసు కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపిందన్నారు. నోటీఫికేషన్ విడుదల నుంచి పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి,నియామక ప్రక్రియ ముగిసేవరకు ప్రతి దశకూ ఈ క్యాలెండర్లో స్పష్టమైన గడువులను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం సన్నద్ధమై పరీక్షలు రాసి అధిక మార్కులు సాధించిన పోస్టులను కైవశం చేసుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీ గడ్డం రామకృష్ణారెడ్డి గారు పిలుపునిచ్చారు.

# సుంకులాంబ తిరునాళ్ల సందర్భంగా వద్దిరాలలో వైసీపీ నాయకుల సందర్శన

### అనారోగ్యంతో ఉన్న యువ నాయకుడి తండ్రి పరామర్శ

**మార్చి 20 ప్రజా జ్యోతి మైలవరం :** మైలవరం మండలం వద్దిరాల గ్రామంలో జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ సుంకులాంబ అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా వైసీపీ నాయకులు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు గిరిధర్ రెడ్డి, మోహన్ రెడ్డి, శివ గురెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, మహేశ్వర రెడ్డి తదితరులు బీసీ సెల్ కన్వీనర్ రామాంజనేయులు యాదవ్ ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.తిరునాళ్ల సందర్భంగా వారు సుంకులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయంలో జరుగుతున్న అలంకరణలు, భక్తుల రద్దీ, తిరునాళ్ల ఏర్పాట్లను పరిశీలించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొంటుండటంతో పండుగ వాతావరణం నెలకొంది.అనంతరం వైసీపీ యువ





నాయకుడు సురేష్ రెడ్డి తండ్రి ఆరోగ్యం బాగాలేకపోవడంతో ఆయనను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పిన నాయకులు, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైతే వైద్య సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు నాయకులకు స్వాగతం పలికారు. తిరునాళ్ల సందర్భంగా గ్రామంలో భక్తి వాతావరణం నెలకొనగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# ఎటపాక సచివాలయంలో సిబ్బంది గైర్హాజరు.

### స్తంభించిన సేవలు!
### తెరిచి ఉన్న ఆఫీస్... కానీ పనులు చేయడానికి ఎవరూ లేరు
### గంటల తరబడి వేచి చూసిన ప్రజలు... నిరాశతో వెనుదిరుగు
### అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డ ఆదివాసి నేత కుంజా శ్రీను
### స్పందించకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు హెచ్చరిక

**ఎటపాక, మార్చి 20 (ప్రజాజ్యోతి):**ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ఎటపాకలో పూర్తిగా నిర్వీర్యమవుతోంది. మండల కేంద్రంలోని సచివాలయంలో సిబ్బంది గైర్హాజరు కావడంతో ప్రజలకు అందాల్సిన సేవలు అందని ద్రాక్షలా మారుతున్నాయి. శుక్రవారం కార్యాలయం తెరిచి ఉన్నప్పటికీ, లోపల ఒక్క సిబ్బంది కూడా కనిపించకపోవడం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది.

**అరగంట కాదు... గంటల పాటు వేచి చూసినా ఫలితం లేదు:** ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను వ్యక్తిగత పని నిమిత్తం శుక్రవారం ఉదయం 11:30 గంటల సమయంలో సచివాలయానికి వచ్చారు. దాదాపు మధ్యాహ్నం 12 గంటల వరకు వేచి చూసినా ఒక్క సిబ్బంది కూడా కనిపించకపోవడం ఆశ్చర్యం కలిగించింది. కార్యాలయం తలుపులు తెరిచి ఉన్నా, కుర్చీలు ఖాళీగా ఉండటంతో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోంది. దూరప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనులు, ఇతర ప్రజలు సిబ్బంది కోసం వేచి చూసి చివరికి నిరాశతో వెనుదిరిగారు.






**ఫిర్యాదులు చేసినా స్పందన లేని అధికారులు:**ఈ సందర్భంగా కుంజా శ్రీను మాట్లాడుతూ.. సచివాలయంలో సిబ్బంది కొరతపై గతంలోనే చింతూరు ఐటీడీఏలో 'పీజీఆర్ఎస్' ద్వారా ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. "ఉన్న సిబ్బంది కూడా సమయపాలన పాటించకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి?" అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ లక్ష్యం మంచిదైనా, క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.

**కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిక:**సచివాలయ సిబ్బంది తీరుపై జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని కుంజా శ్రీను స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎటపాక సచివాలయంలో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి, ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# కనుల పండువగా జరిగిన రసధుని ఉగాది వేడుకలు

### అందరినీ అలరించిన కవి సమ్మేళనం, పంచాంగ శ్రవణం

**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టిరామం. మార్చి 20.:** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా పాలకొల్లులో బంగారు వారి శ్రీ ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో రసధుని సాహితీ సంస్థ, శ్రీ వాసవి ఆర్య వైశ్య సంఘం సంయుక్తంగా గురువారం జరిపిన ఉగాది వేడుకలు కనుల పండువగా జరిగాయి. తొలుత ఈ కార్యక్రమం లో పాల్గొనటానికి వచ్చిన అతిధులను,కవులను కవి కోలాటి పెద్దిరాజు స్వాగతించగా ఈ కార్యక్రమానికి రసధుని అధ్యక్షులు కొట్టి భాస్కరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవులు కళాకారులకు ఎక్కడైతే ఆదరణ గౌరవం లభిస్తుందో ఆ ప్రాంతం సస్య శ్యామలంగా ఉంటుందన్నారు. తెలుగువారి పండుగలలో ఉగాదికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. రసధుని ఉగాదికిప్రతి ఏటా క్రమం తప్పకుండా కవి సమ్మేళనం నిర్వహిస్తున్నదన్నారు. అతిథులుగా పాల్గొన్న పెద్దిభోట్ల లక్ష్మీనారాయణ, ఉన్నమట్ల కబర్ధి, శ్మాటూరి వెంకట నరసింహమూర్తి, ఆర్. యన్.వి.ఆర్. ప్రవీణ్ భాను తమ ఉగాది సందేశాన్ని ఇచ్చారు. శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది ప్రజలందరికీ శుభాన్ని, సుఖాన్ని, ఆనందాన్ని, ఐశ్వర్యాన్ని కలిగించాలని తమ సందేశంలో అభిలషించారు. అనంతరం ప్రముఖ కవి, రచయిత శ్రీ మామిడిశెట్టి శ్రీనివాసరావు జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు, కవయిత్రులతో నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనం సభికుల్ని అలరించింది.



ఈ సందర్భంగా మామిడిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉగాది పండుగ కాలానికీ, మానవ జాతికీ ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుందన్నారు., వసంతం రాకతో పకృతి అణువణువూ నూతన శోభను సంతరించుకుంటుందన్నారు., లేత మావి చిగుళ్ళు, వేప పూతలు, కోయిల పాటలతో పాటు కవి కోకిలల కవితా గానాలు ఉగాది పర్వదినానికి నిండుదనాన్ని తీసుకొస్తాయన్నా రు., ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు, మనిషిలో ఉన్న అరిష ద్వర్గాలకు ప్రతిబింబాలనీ, వాటిని అదుపులో ఉంచుకుంటేనే జీవితం గెలిచినట్లు అనని వివరించారు. అనంతరం శ్రీ సోమంచి శ్రీనివాసశాస్త్రి జరిపిన పంచాంగ శ్రవణం అందరినీ ఆకట్టుకుంది. రసధుని సాహితీ సంస్థ నిర్వహించిన ఉగాది కవితల పోటీల్లో విజేతలకు నగదు బహుమతులను నిర్వాహ కులు అందించారు.జకవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు, కవయిత్రులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రసధు ని సభ్యులు భట్టిప్రోలు సత్యనారాయణ, వామన మూర్తి, కొట్టి రామం, ఇనుముల వెంకటేశ్వరరావు పాత్రికేయులు గోపి తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రెస్ మీట్ కామెంట్స్.

**ఆళ్లగడ్డ మార్చి 20 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియా శుక్రవారం నాడు ప్రెస్ మీట్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల ప్రియా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ఎలా పనిచేస్తున్నారో ప్రజలందరూ చూస్తున్నారు, ప్రభుత్వం ఎన్ని కష్టాల్లో ఉన్న ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒకటి చేసి చూపిస్తున్నారు.ఆరోజు వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను మరియు నిరుద్యోగ యువతీ యువకులను జాబుల పేరుతో నిండా ముంచారని, లోకేష్ అన్న పాదయాత్రలో నిరుద్యోగ యువతీ యువకుల సమస్యలు మరియు రైతుల సమస్యలు ఎన్నో విన్నారు. అవన్నీ గత ప్రభుత్వంలోగా కాకుండా కూటం ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు నిరుద్యోగ యువతీ యువకుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.ఉగాది రంజాన్ పండుగ సందర్భంగా మంత్రి నారా లోకేష్ అన్న జాబ్ కాలండర్ రిలీజ్ చేయడం జరిగిందని ఇది రెండవ జాబ్ క్యాలెండర్, మొదటి జాబ్ క్యాలెండర్లో 15 వేల ఉద్యోగాలు రెండవ జాబ్ క్యాలెండర్లో పదివేల ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయడం జరిగిందని, అధికారంలో వచ్చిన 20 నెలల్లో స్వల్ప కాలంలోనే సుమారు 6,28,347, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి నిరుద్యోగ యువతీ యువతకు అండగా ఉంటున్న మాటలే పెట్టుకున్న కూటమి ప్రభుత్వంకు,



ప్రజలందరి తరపున మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.పదివేల ఉద్యోగాల్లో భాగంగా 2600 పైగా టీచర్ పోస్టులు, 1500 అధ్యాపక పోస్టులు,1400 కానిస్టేబుల్ ఉద్యోగాలకు భర్తీకి శ్రీకారం, 600 గ్రూప్ పోస్టులకు క్యాలెండర్ లో చేర్చడం జరిగింది, ఇదే కాకుండా ఆళ్లగడ్డ ప్రాంతంలో మాట ఇచ్చిన ప్రకారం 5000 ఉద్యోగాలకు గాను ఇప్పటికే 700 ఉద్యోగాలు ఇప్పిచ్చడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

# పలు ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో ఉగాది పర్వదిన వేడుకలు.

**రుద్రవరం మార్చి 20 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండల కేంద్రం రుద్రవరం తో పాటు పలు ఆలయాలలో పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం సాయంత్రం పడమటి వీధి లోగల ప్రతాపరుద్ర ఆంజనేయ స్వామి ని భక్తులు దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అక్కడ నిర్వహించిన పూజా కార్యక్రమాలలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయ అర్చకులు వారణాసి గోపిశర్మ భక్తులకు పంచాంగ శ్రవణం నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ చైత్ర మాసం శుక్లపక్షం పాడ్యమి రోజున ఆ విధాత ఈ జగత్తును సృష్టించాడని నమ్ముతారు. సోమకుడు వేదాలను తస్కరించిన కారణంగా మత్స్యావతారం ధరించిన విష్ణువు అతడిని సంహరించి వాటిని తిరిగి బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని పురాణప్రతీతి. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున సూర్యోదయ





వేళలో బ్రహ్మ దేవుడు సృష్టిని సృష్టించాడని అంటారు. అంటే కాలగణాన్ని గ్రహ, నక్షత్ర, రుతు, మాస వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఆ రోజు వర్తింపజేస్తాడని నమ్మకం. అంతేకాకుండా వసంత రుతువు కూడా ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది. అందుకే నూతన జీవితానికి నాందిగా ఉగాది పండుగను జరుపుకుంటారు. శాలివాహనుడు పట్టాభిషక్తుడైన ఈ రోజు ప్రాశస్త్యంలోకి వచ్చిందని మరో గాథ ఉంది. 'ఉగాది', 'యుగాది' అనే రెండు పదాలు వాడుకలో ఉన్నాయి. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైనదినమే ఉగాది. యుగం అనగా 'ద్వయం; లేదా 'జంట' అని అర్థం. ఉత్తారయణ, దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం కాగా.. ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది. ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందింది అని తెలియజేశారు.

# శ్రీ శ్రీ శ్రీ విజయ కాసులమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర మాజీ మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం చిర్రయానం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ విజయ కాసులమ్మ అమ్మవారిని రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం చిర్రయానం గ్రామస్తులు భక్తులు మరియు గ్రామ పెద్దలు భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాని చిర్రయానం మాజీ సర్పంచ్ అంగని నరసింహమూర్తి నాగలక్ష్మి దంపతులు మరియు కాశిరాజు, అన్నవరం, ఓలేటి శ్రీను తదితరులు పాల్గొనరు

# నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వ నిధులతో పాటు సి ఎస్ ఆర్ నిధులు తెస్తున్నాము.

### విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీలో మంత్రి నిమ్మల రామానాయుడు.

**పాలకొల్లు.ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.మార్చి 20.** :పాలకొల్లు నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం నుండి కోట్లాది రూపాయలు తీసుకువస్తున్నామని అదే విధంగా ప్రజలకు మేలు చేకూర్చడానికి వివిధ కంపెనీలు, ఏజెన్సీలనుండి సి యెస్ ఆర్ నిధులు తీసుకురావడం జరుగుతున్నదని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. స్థానిక ఎమ్ ఎమ్ కే మున్సిపల్ హై స్కూల్, బి అర్ ఎమ్ వి గరల్స్ హైస్కూల్ కు చెందిన 250 మంది విద్యార్థిని విద్యార్థులకు ఎమ్ ఎమ్ కె మున్సిపల్ హై స్కూల్ వద్ద జరిగిన కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు యూనియన్ బ్యాంక్ అందచేసిన సి యస్ అర్ నిధులతో ఉచితంగా సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో తొమ్మిదో తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు విడతల వారీగా ఉచితంగా సైకిళ్లను అందజేస్తామని అన్నారు. ముందు ముందు ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థుల వరకు ఉచితంగా సైకిళ్లను అందజేయాలన్న ఆలోచన ఉందన్నారు.యూనియన్ బ్యాంక్ నుండి నిధులు తీసుకురావటానికి శ్రమ పడవలసి





వచ్చిందన్నారు. ఎన్నో ఏళ్ళ క్రితం తమ తండ్రి పేరున ఏర్పాటు చేసిన ధర్మారావు ఫౌండేషన్ నుండి అగ్రి ప్రమాదం భాధితులను ఆదుకోవడం, వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చెయ్యటం,ప్రభుత్వాసుపత్రి వద్ద ఉచిత భోజనాలు, గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇవి కాకుండా మరణ సమయంలో అవసరమయ్యే ఫ్రీజర్ భాక్సులు , కైలాస రథం వంటివి సమకూరుస్తుండగా అవి అవసరమైనవారికి ఉపయోగ పడుతున్నాయని అన్నారు. మంచినీరు అందుని ప్రాంతాలకు ట్యాంక్ లతో త్రాగునీటిని సరఫరా చేస్తున్నామన్నారు. పాలకొల్లులో హిందూ స్మశాన వాటిక అడుగుపెట్టలేని స్థితిలో ఉండేదని దానిని ఎంతో సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని గ్రామాలలోను స్మశానవాటికలను కైలాస వనంలుగా తీర్చిదిద్దాలన్న ఆలోచన ఉన్నదని మంత్రి నిమ్మల తెలిపారు. గ్రామాలలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ విద్య అభ్యసించి ఉన్నత స్థానానికి చేరుకుని వారి కుటుంబంలో మార్పు తేవాలన్నారు. కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి అన్ని విధాలుగా ప్రోత్సాహిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ సి చైర్మన్ కోడి విజయ భాస్కర్ మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ టీడీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి రోజారమణి బీజేపీ నాయకులు ఉన్నమట్ల కపర్ధిటీడీపీ జనసేన నాయకులు నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు ధర్మారావు పౌండేషన్ సభ్యులు యూనియన్ బ్యాంక్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీసీతారాముల కళ్యాణానికి పందిరిముహూర్తం!..





**వి.ఆర్.పురం,మార్చి20(ప్రజాజ్యోతి) :** శ్రీ సుందర సీతారాముల కళ్యాణం వసంతపక్ష తిరు కళ్యాణ మహోత్సవం,స్వస్తిశ్రీ పరాభనామ సంవత్సర చైత్రశుద్ధనవమి శుక్రవారం మార్చి 27 అభిజిత్ ముహూర్తమునకళ్యాణమహోత్సవం జరుగుతుందని,శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,భక్తులకు శుభవార్త తెలియజేశారు.గురువారం ఉగాది పర్వదినాన పందిరిముహూర్తం కార్యక్రమంనిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ సుదర్శన్ రావు,మాట్లాడుతూప్రతీరోజు స్వామివారికిఅభిషేకములు,అష్టోత్తరములు,కుంకుమపూజలు, నిర్వహిస్తున్నామని,సూచించారు.శ్రీరామగిరి,ఆలయప్రధానఅర్చకులు సౌమిత్రి పురుషోత్తమాచార్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.భద్రాచలం, వి.ఆర్.పురం, చింతూరు,జీడిగుప్ప,నుండి ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సులు ఏర్పాటుకు సహాకరిస్తున్నారని వివరించారు.వేలేరుపాడు నుండి వచ్చు భక్తులకోసం తాట్కూరుగొమ్ము,దగ్గర పడవ దాటవచ్చునని తెలిపారు.ఉదయం10:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు శ్రీసీతారాములకళ్యాణం జరుగుతుందని,స్పష్టంచేశారు. భక్తులకుఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా!ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.శ్రీసీతారాముల కళ్యాణం,తిలకించి ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, పొందాలనిభక్తులకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు ఇచ్చిన మాటనిబెటుకున్న కూటమి ప్రభుత్వం

**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి మార్చి 20 (రిపోర్టర్ జ.మదుసుధన్ రెడ్డి ) :** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియా శుక్రవారం నాడు ప్రెస్ మీట్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అఖిల ప్రియా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ఎలా పని చేస్తున్నారో ప్రజలందరూ చూస్తున్నారు, ప్రభుత్వం ఎన్ని కష్టాల్లో ఉన్న ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒకటి చేసి చూపిస్తున్నారు.ఆరోజు వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను మరియు నిరుద్యోగ యువతీ యువకులను జాబుల పేరుతో నిండా ముంచారని, లోకేష్ అన్న పాదయాత్రలో నిరుద్యోగ యువతీ యువకుల సమస్యలు మరియు రైతుల సమస్యలు ఎన్నో విన్నారు. అవన్నీ గత ప్రభుత్వంలోగా కాకుండా కూటం ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు నిరుద్యోగ



యువతీ యువకుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.ఉగాది రంజాన్ పండుగ సందర్భంగా మంత్రి నారా లోకేష్ అన్న జాబ్ కాలండర్ రిలీజ్ చేయడం జరిగిందని ఇది రెండవ జాబ్ క్యాలెండర్, మొదటి జాబ్ క్యాలెండర్లో 15 వేల ఉద్యోగాలు రెండవ జాబ్ క్యాలెండర్లో పదివేల ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయడం జరిగిందని,అధికారంలో వచ్చిన 20 నెలల్లో స్వల్ప కాలంలోనే సుమారు 6,28,347, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి నిరుద్యోగ యువతీ యువతకు అండగా ఉంటున్న మాటలే పెట్టుకున్న కూటమి ప్రభుత్వంకు, ప్రజలందరి తరఫున మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.పదివేల ఉద్యోగాల్లో భాగంగా 2600 పైగా టీచర్ పోస్టులు, 1500 అధ్యాపక పోస్టులు,1400 కానిస్టేబుల్ ఉద్యోగాలకు భర్తీకి శ్రీకారం, 600 గ్రూప్ పోస్టులకు క్యాలెండర్ లో చేర్చడం జరిగింది, ఇదే కాకుండా ఆళ్లగడ్డ ప్రాంతంలో మాట ఇచ్చిన ప్రకారం 5000 ఉద్యోగాలకు గాను ఇప్పటికే 700 ఉద్యోగాలు ఇప్పిచ్చడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

# పార్థివ దేహాన్ని అడ్డుకున్న దోషులను 24 గంటల్లో అరెస్టు చేయాలి

### మాజీ ఎంపీ జీ.వీ హర్ష కుమార్ డిమాండ్



**పి.గన్నవరం ప్రజాజ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం మండలం కుందాలపల్లి గ్రామంలో ఒక దళిత వ్యక్తి కాట్రు శ్రీనివాసరావు మరణించగా అతని పార్థివ దేహాన్ని గ్రామస్తులు తీసుకువెళుచుండగా అక్కడ ఉన్న అగ్రకుల యువకులు అడ్డుకొని దాడి చేచి ఈ రోడ్డు వెంట మీరు వెళ్లడానికి వీలులేదని దూషించడం జరిగిందని. దీనిపై బాధితులు పి గన్నవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వారిపై వెంటనే చర్యలు తీసుకోకపోవడంపై అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు జీవీ హర్ష కుమార్ ఈరోజు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అగ్రకులాల నాయకులు దళిత ఎస్సీ సప్లాన్ నిధులతో రోడ్లు వాటర్ ట్యాంకులు నిర్మించి గ్రామాలను అభివృద్ధి పరచుకుని ఎస్సీలకు ఇప్పుడు రోడ్డు మీద వెళ్లడానికి దారి లేకుండా త్రాగునీరు సరిగా ఇవ్వకుండా ఇబ్బంది చేయుచున్నారని తక్షణమే పార్థివదేహాన్ని అడ్డుకొని దాడి చేసిన వారిపై 24 గంటల్లో చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సంఘటన స్థలాన్ని బాధితులను పరామర్శించి వారికి తక్షణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించకపోతే మరలా ఈ గ్రామం వస్తానని అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు జివి హర్ష కుమార్ హెచ్చరించారు. అలాగే దళిత బహుజన మహిళ శక్తి జాతీయ అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సివిల్ సప్లై విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు న్యాయవాది కొంకి రాజామణి మాట్లాడుతూ కాట్రు శ్రీనివాసరావు మృతదేహంతో ఉన్న పెట్టెను కింద పడేసి ఈ రోడ్డుపై వెళ్లడానికి వీల్లేదు అంటూ దాడి చేయడం అమానుషమని సిగ్గుచేటని ఎస్సీల నిధులతో వేసిన రోడ్లు ఎస్సీ కులస్తులకు కేటాయించాలని తీవ్రంగా ఖండించారు దీనిపై పి గన్నవరం పోలీస్ స్టేషన్ నందు కంప్లైంట్ ఇచ్చిన వెంటనే కేసు నమోదు చేయలేదని దోషులు అరెస్ట్ చేయలేదని వెంటనే దోషులను అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చింతా లక్ష్మి చింతా మధుబాబు కాట్రు వెంకటేశ్వరరావు సింహం నాగరాజు ఎడ్ల ఆదినారాయణ గుమ్మడి ప్రసాద్ మర్రి శీను తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23న లేబర్ కోడ్లను రద్దుకై విజయవాడలో నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయండి:

### ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్

**గుంతకల్లు మార్చి 20 (ప్రజా జ్యోతి):** లేబర్ కోడ్లను రద్దుకై ఈనెల 23న విజయవాడలో ధర్నా చౌక్ వద్ద నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ పిలుపునిచ్చారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర కమిటీ ముద్రించిన గోడపత్రా లను శుక్రవారం పట్టణంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు పరచి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ఏప్రిల్ 1 తేదీ నుండి అమలు చేయడం జరుగుతు న్నది. దీన్ని వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఆందోళన కార్యక్రమాలు, సమ్మెలు జరుపుతున్న కేంద్ర ప్రభుత్వం మొండిగా పెట్టు బడిదారు వర్గాలకు బహుళ జాతి కంపెనీలకు కార్పొరేట్ కంపెనీలకు అనుకూల మైన టువంటి కార్మిక కోడ్లను తీసుకురావడం జరుగుతు న్నది. దీనివలన కార్మికులు స్వాతంత్రానికి పూర్వము తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు సౌక ర్యాలను నిర్వీర్యం చేయడం జరుగుతున్నది. కార్మికులను కట్టు బానిసలుగా యాజమాన్యాల దగ్గర అదుపు ఆజ్ఞలో ఉండే విధంగా మోడీ కార్మిక విధానాలు ఉన్నాయి. కార్మికు లకు ఈఎస్ఐ,పీఎఫ్, గ్రాడ్యుటీ,బోనస్,సమ్మె చేసే హక్కు, యూనియన్ పెట్టుకునే హక్కు




తదితర హక్కులుగా ఉన్న చట్టాలను లేబర్ కోడ్ల గా మార్చడంతో మెజార్టీ కార్మికు లు పై హక్కులను కోల్పోయే పరిస్థితి ఉన్నది. అందువలన 4 లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ వాటిని రద్దు పరిచి తిరిగి 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23 వ తేదీన కామ్రేడ్ భగత్ సింగ్ వర్ధంతి రోజున విజయవాడలో ధర్నా చౌక్ లో ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నాను వేలాది మందితో నిర్వహిం చడం జరుగుతున్నది. ఈ ధర్నా కార్యక్రమంలో కార్మికు లు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు పట్టణ కార్యదర్శి హనుమంతు, రాందాస్ జిల్లా కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్, భాష, విశ్వనాథ్, వసికేరి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండగ సందర్భంగా దర్గాల దగ్గర సౌకర్యాలు ఏర్పాటు చేయాలి:

ఇన్సాఫ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ఎండి గౌస్




**గుంతకల్లు మార్చి 20 (ప్రజా జ్యోతి):** రంజాన్ సందర్భంగా నెలరోజుల పాటు ముస్లింలు కఠోర ఉపవాస దీక్ష పాటించడం గొప్ప వరంగా భావిస్తారని, రంజాన్ పండుగ ముస్లింలకు మాత్రమే ప్రత్యేకత కాకుండా, సమస్త ప్రజానీకం ఆయురారోగ్యా లతో పాటు ఆర్థికంగా ఎదుగు తూ ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలతో వెదజల్లాలని అల్లా ని వేడుకుంటారు. తదు పరి పండగలో భాగంగా మరుసటి రోజు బాసిఖుర్దా రోజున ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో, స్నేహితులతో సంయుక్తంగా వివిధ ప్రాంతాల దర్గాల దగ్గరకు వెళ్లి అక్కడ విశిష్టంగా ప్రార్థన, సేవలు చేయడం ఆనవాయితిగా వస్తున్నది. కావున గుంతకల్లు మండలం లోని ముస్లిం సోదరులు కుటుంబ సభ్యుల తో పాత కొత్త చెరువు దర్గా మరియు నక్కన దొడ్డి దర్గా, కసాపురం తిక్క స్వామి దర్గా దగ్గరకు వెళ్తారు. కావున పాత కొత్త చెరువు, నక్కన దొడ్డి దర్గా, తిక్క స్వామి దర్గా వద్ద ప్రభుత్వము ప్రజలకు తరవీహ్ ప్రార్థనల కోసం సురక్షితమైన త్రాగునీరు, రాత్రి వేళలో విద్యుత్ లైట్లు, పార్కిం గ్, పరిశుభ్రత కోసం పారిశు ద్ధ్యం సౌకర్యాలు ఏర్పాటు చేయాలని శుక్రవారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఇన్సాఫ్ నియోజకవర్గం ఇన్చార్జి ఎస్ఎండి గౌస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఎన్.కొట్టాల కుమార్ భాష, దౌల,పి. షబీర్ భాష, అబ్దుల్ నబీ ఫర్హాన్ పాల్గొన్నారు.

## రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**కనిగిరి మార్చి 20 ప్రజాజ్యోతి :** కనిగిరి నియోజకవర్గ ముస్లిం సోదర, సోదరీమణులకు , మరియు తెలుగుదేశం పార్టీలోని ముస్లిం సోదర సోదరీమణులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ రంజాన్ ఈద్ ముబారక్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ రంజాన్ ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన మాసం, ఈ మాసం ఆత్మ నియంత్రణ, దాన గుణం మరియు ఆధ్యాత్మిక శుద్ధికి ప్రతీక అని, నెల రోజులపాటు తెల్లవారుజాము నుండి సూర్యాస్తమయం వరకు కఠిన ఉపవాసాలు పాటిస్తూ పేదలకు సహాయం చేస్తూ ఖురాన్ పఠనంతో అల్లాహ్ ను ఆరాధించడం ఈ మాసం యొక్క ముఖ్య విశిష్టత అని తెలిపారు. రంజాన్ మాసంలో ధనికులు తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు ఫిత్రా (దానం) తప్పనిసరిగా ఇచ్చి రంజాన్ పండుగను సోదరులందరూ సర్వ సమాన సౌభ్రాతత్వం తో జరుపుకుంటారని, నెలరోజుల ఉపవాసాల తరువాత షవ్వాల్ నెలవంకను చూసి రంజాన్ పండుగను జరుపుకుంటారని పండుగ రోజున ఈద్గాలలో, మసీదులలో నమాజులు చేసి అల్లాహ్ కృపకు పాత్రులవుతారని, ఈ రంజాన్ పండుగ మానవాళికి సహనం, సోదర భావం, పరోపకారం మరియు అల్లాహ్ పై విశ్వాసాన్ని చాటి చెబుతుందని దారపనేని పేర్కొన్నారు.

## పొగాకు రైతులను ఓదార్చిన బొర్రా నరేష్ కుమార్!..

ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా!..



**వి.ఆర్.పురం,మార్చి20 (ప్రజాజ్యోతి):** అసలే కష్టాల్లో ఉన్న రైతులను అకాలవర్షం నిండా ముంచిందని,రైతుల బాధలు వర్ణనా తీతంగా ఉందని తెలుగుదేశం పార్టీ మం డల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం ఆయన రైతులపొగాకు పంట పొలాలను,పార్టీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈసంద ర్భంగా రైతులను ఓదార్చారు. గురువారం రాత్రి ప్రకృతివిలయతాం డవంచేసి వర్ష బీభత్సంసృష్టించిందని ఆ విలయతాం డవంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఆయన ఆవేదన చెందారు.వరరామ చంద్రాపురం, మండలంలోని వడ్డిగూడెం రేఖపల్లిలో వర్ష భీభత్సానికి "రేకుల గృహాలు" గృహాసము దాయాలు చిన్నా భిన్నం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళ్తే పోలవరం జిల్లా,చింతూరు డివిజన్,వరరామచంద్రాపురం, మండ లంలో భీభత్సమైన ఈదురుగా లులువీస్తూ,రాళ్లతో విపరీతమైన వర్షపాతం నమోదవడంతో పొగాకురైతులు తీవ్రంగా నష్టపో యారని,ఈ మధ్యకాలంలో ఈవిధమైనవర్షం నమోదు కాలేదని రైతులుఆవేదన చెందు తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వంస్పందించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# భవానిదేవి ఆవిర్భవించిన రోజు

**బనగానపల్లె (కోవెలకుంట్ల)ప్రజా జ్యోతి మార్చి 20** :మరియు అశోకాష్టమి అంటారు. ఆరోజు భవాని మాతని పూజిస్తారు. స్త్రీలు అమ్మవారిని అశోక పుష్పాలతో పూజించి , అశోకవృక్షం చిగురుని సేవిస్తే గర్భ శోకం కలుగదు అని శాస్త్రము చెప్పింది.

**చైత్ర శుద్ధ నవమి :** శ్రీరామనవమి . శ్రీమహావిష్ణువు తన పూర్ణావతారము అయిన శ్రీరామునిగా అవతరించిన రోజు. ఈ రోజు ఊరూరా , వాడవాడలా శ్రీసీతారాముల కళ్యాణం చేస్తారు. నూతన సంవత్సరంలో సీతారాముల కళ్యాణం జరిగిన తరువాతే ప్రజలు తమ ఇంట వివాహాది శుభకార్యాలు తలపెడతారు. వాల్మీకి రామాయణం ప్రకారం శ్రీరాముడు జన్మించిన సంవత్సరం విళంబినామ సంవత్సరం.

**చైత్ర శుద్ధ ఏకాదశి :** వరూధిన్యేకాదశి , కామద ఏకాదశి అని అంటారు.



**చైత్ర శుద్ధ పౌర్ణమి :** స్త్రీలు చిత్రవర్ణాలు గల (రక రకాల రంగులు) వస్త్రాలను దానం చేయటం వల్ల సౌభాగ్యం కలుగుతుంది. ఈ రోజు చిత్రగుప్తుని వ్రతం చేసిన మంచిది. ఉత్తర భారతదేశంలోని వారు హనుమజ్జయంతిని జరుపుకుంటారు.

**చైత్ర బహుళ త్రయోదశి :** యజ్ఞవరాహ జయంతి. సృష్ట్యాదిలో భూమిని సుప్రతిష్ఠితం చేయడానికి యజ్ఞవరాహమూర్తి అవతరించిన రోజు.ఇలా మాసమంతా ఎన్నో విశిష్టతలు , ప్రాధాన్యతలు కలిగిన మాసం చైత్ర మాసం. ఈ మాసంలో జ్ఞాన సముపార్జన చేయమని సూచించారు. మనమంతా కూడా ఉత్సాహంతో ఉగాదిని జరుపుకుని , రామాయణ సారాన్ని గ్రహించి , సీతారాముల కళ్యాణం చూసి తరించి , సనాతన ధర్మాచరణకై పాటుపడడం ఉత్తమం...

## కూటమి ప్రభుత్వంతో సాధ్యం కానిది ఏదీ లేదు.








**తేది. 20/03/2026.ప్రజా జ్యోతి న్యూస్ పాతపట్నం :** కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం.పాతపట్నం నుంచి చెన్నై, హైదరాబాద్ ప్రాంతాలకు వలస కూలీల సౌకర్యార్థం గుణుపూర్ నుంచి కొత్త రైల్వే సర్వీసులు ప్రారంభించాలని కేంద్ర మంత్రిని కోరిన ఎమ్మెల్యే ఎంజీఆర్.పాతపట్నం నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది.స్థానిక ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రాజా రాణి ఎక్స్ ప్రెస్ రైల్వే హాల్ట్ స్టేషన్ను ఈరోజు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు మరియు పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు కలిసి ఘనంగా ప్రారంభించారు.గత కొంతకాలంగా ఈ హాల్ట్ కోసం ప్రజలు ఎదురుచూస్తున్న తరుణంలో, ఎమ్మెల్యే గోవిందరావు ప్రత్యేక చొరవ తీసుకుని కేంద్ర మంత్రితో సమన్వయం చేసి ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ హాల్ట్ ప్రారంభంతో వేలాది మంది ప్రయాణికులకు, ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులు మరియు చిన్న వ్యాపారులకు రవాణా సౌకర్యం మరింత సులభం కానుందికేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ "పాతపట్నం ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి ఈ రైల్వే హాల్ట్ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉంది. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడం కేంద్ర ప్రభుత్వ లక్ష్యం.ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చొరవతో ఈ హాల్ట్ సాధ్యమైంది.భవిష్యత్తులో కూడా ఈ ప్రాంత అభివృద్ధికి మరిన్ని ప్రాజెక్టులు తీసుకువస్తామన్నారు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతు"పాతపట్నం ప్రజల కల నిజమైంది.ఈ హాల్ట్ కోసం ఎన్నో రోజులుగా కృషి చేశాము. కేంద్ర మంత్రి గారితో కలిసి ప్రయత్నించి ఈ సౌకర్యాన్ని అందించగలిగాము.ఇది ప్రారంభం మాత్రమే... భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు .ఈ కార్యక్రమంలో రైల్వే ఉన్నతాధికారులు, ఎన్ డి ఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు మరియు ప్రజలు, ప్రయాణికులు పాల్గొన్నారు.

## యువతకు 20 లక్షల ఉద్యోగాలకు నూతన దిశగా కూటమి ప్రభుత్వం.

**ప్రజా జ్యోతి న్యూస్ పాతపట్నం :** జాబ్ క్యాలెండర్తో నిరుద్యోగులకు ఆశాకిరణం.నాటి యువగళంలో ఇచ్చిన మాట ప్రకారం నేడు కూటమి ప్రభుత్వం ఉగాది రోజున జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన రాష్ట్ర ఐటి, విద్య శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు కి ధన్యవాదములు తెలిపిన పాతపట్నం శాసనసభ్యులు ఎంజీఆర్ స్కిల్ డెవలప్మెంట్, పారిశ్రామిక వృద్ధితో ఉద్యోగాల సృష్టి.పాతపట్నం నియోజ కవర్గ కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాబోయే 20 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యంగా కార్యాచరణ చేపట్టినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు 20 నెలల్లోనే 6,28,347 ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు.టీడీపీ పాలనలో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులతో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించడమే లక్ష్య మని స్పష్టం చేశారు. స్కిల్ డె వలప్మెంట్, పారిశ్రామిక వృ ద్ధి ద్వారా యువతకు విస్తృత అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రతి సంవత్సరం నిరు ద్యోగులకు ఉద్యోగ అవకా శాలు అందించే విధంగా చర్య లు తీసుకుంటున్నామని తెలి పారు.విద్య, పారిశ్రామిక రం గాల్లో పెట్టుబడులు పెంపుతో యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని వివరించారు.ప్రభుత్వ విధానాల ఫలితంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవ కాశాలు విస్తరిస్తున్నాయని తెలిపారు.హైటెక్ రంగాల్లో కొత్త అవకాశాలు సృష్టిస్తూ యువతను ప్రోత్సహిస్తున్నామని చెప్పా రు.పాతపట్నం నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తూ, ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో పర్లాకిమిడి శాసనసభ్యులు రూపేష్ కుమార్ పాణిగ్రహి తో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# చలో వీరవాసరం.

## ప్రపంచంలో డాలర్ విలువ పెరగాలన్న తగ్గాలన్న "ఇటు ఆక్వా అటు సాఫ్ట్వేర్"

ఇచ్చిన హామీలను నెరవేర్చేది ఎప్పుడు.

రైతుల మనుగడను దూరం చేస్తున్న దళారీ వ్యవస్థ

రైతుల నడ్డి విరుస్తున్న సిండికేట్ వ్యవస్థ

**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం22 వ తేదీ ఆదివారం వీరవాసరం తులసి కన్వెన్షన్ హాల్లో జరిగే ఆక్వా రైతుల సదస్సుకు వేలాదిగా తరలి వెళ్తున్న రైతులు, ఉభయ గోదావరి జిల్లాల నుండి హాజరు కాబోతున్న ఆక్వా రైతులుప్రత్యక్షంగా పరోక్షంగా రైతులకు అండగా ఉండవలసిన ప్రభుత్వం ఆదరణ కరువై పూర్తిగా దళారీ వ్యవస్థలో ఆక్వా వ్యవస్థ నడుస్తుం టే దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు ఆందోళన చెందుతుంటే ఆక్వా రైతులకు కరెంటు సబ్సిడీలో గాని మేతల సబ్సిడీలో గాని రాయితీలు ఇవ్వాల్సిన ప్రభుత్వం నుండి ఏ విధమైన స్పందన లేక ఇటు దళారి వ్యవస్థ వలన అటు సిండికేట్ వ్యవస్థ వలన మధ్య విలవిలాడుతున్న ఆక్వా రైతులు. దళారి వ్యవస్థ నుండి ప్రభుత్వం ఈ సమస్యను పూర్తిగా తాత్సారం చేస్తుందంటూ ఆక్వా రైతులు మండిపడుతూ చేసేదేమీ లేక ప్రభుత్వం పై ఉద్యమించడానికి ఉద్యమ బాట పట్టిన ఆక్వా రైతులు. అప్పట్లో ట్రంప్ విధించిన టాక్స్ లపై టాక్సు విధిస్తూ టన్ను కి ఇంత అని చెప్పి వసూల్ చేస్తున్న దళారీ వ్యవస్థలను రూపుమాపవలసిన ప్రభుత్వ వ్యవస్థ పూర్తిగా సిండికేట్ కు ప్రత్యక్షంగాను,పరోక్షంగాను సహకరిస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయంటూ మండి పడుతున్న ఆక్వా రంగం.అదే



సమయంలో ట్రంప్ విధించిన టాక్స్ రూపేనా రైతులు ఇంచుమించుగా పదివేల కోట్ల రూపాయలు నష్టపోయారని ప్రపంచంలోనే డాలర్ విలువ పెరగాలన్న పడిపోవాలన్న ఒకవైపు ఆక్వా రంగం మరోవైపు సాఫ్ట్వేర్ ఇలాంటి పరిస్థి తుల్లో డాలర్ విలువ 93 రూపాయలు పెరిగితే ఏ సందర్భం లోనూ ఆక్వారంగాన్ని బలోపేతం చేయాలని గాని ఆక్వా రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి దిశా నిర్దేశం లేకుండా వ్యవహరిస్తున్న తరుణంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి 60, 70 శాతం ఆక్వారంగా నుండి ఆదాయం అంది స్తుంటే కేవలం ఉభయ గోదావరి జిల్లాల నుండి 40 శాతం ఆదాయం అందిస్తున్న ఆక్వా రంగ రైతులు.అంతర్జాతీయ మార్కెట్ విలువ ఇప్పుడు జరుగుతున్న యుద్ధాన్ని సాకుగా చూపుతూ టన్నుకి 30,40 వేల రూపాయలు తగ్గిస్తూ రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,ఆక్వా రంగంలో రైతులు ఒక్కసారిగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి కంకణం కట్టుకున్నారు.అందులో భాగంగా ఆదివారం 22వ తారీఖున వీరవాసరం తులసీ కన్వెన్షన్ హాల్లో జరగబోయే భారీ బహి రంగ ఆక్వా సభకు హాజరు కాబోతున్న వేలాది ఆక్వా రై తు లు. ఆక్వా చెరువులు ద్వారా ప్రభుత్వా నికి ఆదాయం కల్పిస్తుంటే రైతుల పై ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి ప్రభుత్వం కల్పించడం ఏమిటో అర్థం కాని పరిస్థితుల్లో రైతులు మనోవేదన చెందుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం రైతులను పూర్తిగా ఆదుకుని రైతులకు ఇవ్వాల్సిన ఒకవైపు పవర్ సబ్సిడీ మరోవైపు మేతలపై ట్యాక్స్ తగ్గించి సబ్సిడీ వ్యవస్థలో రైతులకు పూర్తి న్యాయం చేయాల్సిందిగా ప్రభుత్వానికి తెలిసేలా ఈ...చలో.. వీరవాసరం సభ విజయవంతం చేసేలాగా ఆక్వా రైతులంతా కంకణం కట్టు కుని హాజరుకావాలని విజయ వంతం చేయాలని కోరుతూ మీ త్సవటపల్లి నాగభూషణం..

# ముంగిటకే 'ముఖ్యమంత్రి సహాయ నిధి'..

### లబ్ధిదారులకు నేరుగా చెక్కుల పంపిణీ
### ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

**( పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి ) :** పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో దోహదపడుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు అన్నారు. పోలవరం మండలంలోని పోలవరం, పట్టిసీమ, గూటల గ్రామాల్లో పర్యటించిన ఆయన, నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టకాలంలో ఉన్న పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా నేరుగా వారి స్వగ్రామాల్లోనే చెక్కులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.

**లబ్ధిదారుల వివరాలు:**
పుడం విశ్వేశ్వరరావు (పోలవరం): రూ. 93,365/-
మనరి సుబ్బారావు (పట్టిసీమ): రూ. 87,485/-
ర్యాలీ కృష్ణవేణి (పోలవరం): రూ. 31,278/-
దాసరి ప్రభావతి (పోలవరం): రూ. 30,000/-
గూడా వీరాజు (గూటల): రూ. 21,795/-



ఈ పంపిణీ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మంగిన వెంకటరమణ, మాజీ అధ్యక్షులు కుంచె దొరబాబు, పాపోలు రత్తయ్య, నీటి సంఘం ప్రెసిడెంట్ పాదం ప్రసాద్, జనసేన మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని, టౌన్ ప్రెసిడెంట్ పోతుల శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ ఆకుల రాజా పాల్గొన్నారు.అలాగే మండల ఐ టీడీపీ అధ్యక్షులు కోడి శ్రీనివాస్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పిల్లి నాగరాజు, నాయకులు నల్ల రాంబాబు, గ్రామ కమిటీ సభ్యులు పూడి సత్యనారాయణ, ఏనుగుల శ్రీను, సీనియర్ నాయకులు జల్లేపల్లి పెద్దబ్బులు, కొవ్వాడ సత్యనారాయణ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు వసుధ పౌండేషన్ రూ.15 వేల ఆర్థిక సాయం.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. మార్చి 20.:** షుగర్ వ్యాధితో బాధ పడుతున్న పేద కుటుంబం కు చెందిన వ్యక్తి వైద్య ఖర్చులకు వసుధ పౌండేషన్ రూ.15 వేల ఆర్థిక సాయం అందించింది.పాలకొల్లు బ్రాడీ పేటలో నివసిస్తున్న వేగిరాజు రామకృష్ణరాజు (వయస్సు 55) కు షుగర్ ఎక్కువగా ఉండడం వలన వైద్య చికిత్స లో కుడి కాలు వేళ్ళు తొలగించారు..వీరిది ఆర్థికంగా చాలా చిన్న కుటుంబం కావడంతో వసుధ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ మంతెన వెంకటరామరాజు15 వేల రూపాయల చెక్కును పంపించారు. ఈ చెక్కును వసుధ పౌండేషన్ పాలకొల్లు కన్వీనర్ పి బుద్ధరాజు స్వయంగా వెంకటరామరాజు ఇంటికి వెళ్లి చెక్కును అందజేశారు. ఆయన వెంట ఎన్ సాయికుమార్ ఉన్నారు.

# కాట్రేనికోన మండలానికి ఇన్చార్జిలే దిక్కా




**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం కాట్రేనికోన బంగాళాఖాతానికి దగ్గర్లో ఉన్న మండలాల్లో కాట్రేనికోన ఒకటి. సౌకర్యాలు పెద్దగా లేకపోవడంతో అధికారులు చాలామంది ఈ మండలానికి రావడానికి వెనుకడుగు వేస్తున్నారు. మండలంలో వివిధ అభివృద్ధి పనులు నిర్మాణాన్ని పర్యవేక్షించే మండల ఇంజనీరింగ్ విభాగం కార్యాలయం ఎనీ టైం మూత అన్నట్లుఉంటుంది . నరహరి ఇన్చార్జిగా పనిచేస్తున్నారు. వర్క్ ఇన్స్పెక్టర్ అనారోగ్యంతో సెలవు పెట్టారు. కాట్రేనికోన విద్యుత్ శాఖ ఇంచార్జ్ ఏఈ గా పనిచేసిన శ్రీనివాసరావు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అయినవిల్లి ఇన్చార్జి ఏఈ కాట్రేనికోన రావలసి ఉంది. ఆయన కోసం కార్యాలయం ఎదురు చూస్తుంది. కాట్రేనికోన తాసిల్దారుగా డిప్యూటీ తాసిల్దార్ రవికిరణ్ ఎఫ్ఎసి బాధ్యతలు భుజాలు వేసుకుని కార్యాలయాన్ని నడిపిస్తున్నారు. చాలామంది కార్యాలయానికి రాకుండా బయట తన సొంత పనులు చక్క పెట్టుకుంటున్నారు. తంబ్ వెయ్యాలన్న నెపంతో మాత్రమే కార్యాలయానికి వచ్చి మూవింగ్ రిజిస్టర్ లో వివరాలు పెట్టకుండా తుర్రుమంటున్నారు. క్రింది స్థాయి సిబ్బందిని ఎవరైనా వచ్చి అడిగితే పై అధికారులతో మీటింగ్ ఉందని చెప్పిస్తున్నారు. కొంతమంది మండల హెడ్ క్వార్టర్స్ లో కాపురాలు లేకుండా కాకినాడ, రాజమండ్రి, అమలాపురం వంటి ప్రాంతాల నుండి దిగుమతి అవుతున్నారు.

# ఉగాది పురస్కార గ్రహీత "గద్వాల సోమన్న" కు సన్మానం



**మార్చి ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి ) :** ప్రభుత్వం ఏటా ఉగాది పర్వదినం సందర్భంగా వివిధ రంగాలలో విశేష కృషిచేసిన సామాజికవేత్తలు,కవులు, కళాకారులకు ఇచ్చే ఉగాది విశిష్ట పురస్కారాలలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి తెలుగు సాహితీ రంగంలో విశేషంగా సేవలందించిన ఎమ్మిగనూరు పట్టణ నివాసి, నందవరం మండలం, నాగలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గణిత ఉపాధ్యాయుడు ప్రముఖ బాల సాహిత్యవేత్త, బాలబంధు గద్వాల సోమన్న గురువారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా పురస్కారం అందుకోవడంతో శుక్రవారం దళిత నేతలు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్.దేవ సహాయం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ, దళిత రచయితల సంఘం (ద.ర.సం) వ్యవస్థాపక అధ్యక్షులు,ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్, ఎస్సీ బేడ, బుడగ జంగాల రాష్ట్ర అధ్యక్షులు ఎర్రకోట సంకుల మహాలింగప్ప తదితరులు ఆయన గృహంలో శాలువా, పూలమాలతో సన్మానించి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి చిత్రపటం అందజేసి గద్వాల సోమన్నకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏఎస్డబ్ల్యూఓ జి.ఆనంద్, ఎస్సీ బేడ బుడగ జంగాల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, రిటైర్డ్ హెచ్ఎం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# హుస్సేన్ రావు అండ్ సన్స్ మిల్క్ డైరీని ప్రారంభించిన దారపనేని



**కనిగిరి మార్చి 20 ప్రజాజ్యోతి :** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని మోపాడు బంగ్లా, గంగా నగర్ లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు దివంగత మోరుబోయిన హుస్సేన్ రావు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుమారులు ఆదిత్య కిషోర్, జై కిరణ్ లు హుస్సేన్ రావు అండ్ సన్స్ మిల్క్ డైరీ ని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ పాడి రైతుల సౌకర్యార్థం మిల్క్ డైరీ ని స్థాపించడం హర్షించదగ్గ పరిణామం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరీ నిర్వాహకులు ఆదిత్య కిషోర్, జై కిరణ్, మోపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, మట్లే రాహుల్ యాదవ్, మిరియం సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలం దృష్ట్యా నీటిని పొదుపు వాడుకోవాలి

### మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ, పి డి ఓ రాజశేఖర్ గౌడ్
### పండుగల దృష్ట్యా ముమ్మరంగా శానిటేషన్ పనులు



**హొళగుంద,మార్చి 20, ప్రజా జ్యోతి న్యూస్** – వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామంలోని ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ, పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ త్రాగునీరు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.గ్రామంలో గత పది రోజులుగా ముమ్మరంగా శానిటేషన్ పనులు జరుగుతున్నాయని వారు తెలియజేశారు.పండగలను దృష్టిలో ఉంచుకొని ఆలయాలు మసీదులు, ఈద్గాల దగ్గర అలాగే తదితర కాలనీలో శానిటేషన్ చేపడుతున్నట్లు వారు తెలిపారు.గ్రామంలో త్రాగునీరు సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామంలోని వీధిలైటు, శానిటేషన్,తదితర సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు. గ్రామస్తులందరికీ ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేడే రంజాన్ పండుగ...

### పండుగకు ముస్తాబైన ఈద్గాలు



**హొళగుంద, మార్చ్ 20, ప్రజా జ్యోతి న్యూస్** – నెల రోజుల పాటు అత్యంత నిష్ఠతో, క్రమశిక్షణతో కూడిన కఠోర ఉపవాస దీక్షలను ముగించుకుని, ముస్లిం సోదరులు నేడు రంజాన్ (ఈద్–ఉల్–ఫితర్) పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు.హొళగుంద మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.శనివారం ఉదయాన్నే ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి "అల్లాహు అక్బర్" అంటూ స్థానిక ఈద్గాలకు చేరుకుని సామూహిక ప్రార్థనలు చేస్తారు.అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈద్గా యందు ప్రత్యేక దువాలు చేస్తారు.ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని 'ఈద్ ముబారక్' అంటూ సోదరభావాన్ని చాటుకుంటారు. రంజాన్ పండుగ సందర్భంగా హొళగుంద మండలంలోని ఆయా గ్రామాల్లో మసీదులను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొంటున్నారు. హిందూ–ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తారు.

# ఉగాది వేళ మర్రిగూడెంలో ఘనంగా ముత్యాలమ్మ జాతర

### భారీగా తరలివచ్చిన గిరిజన భక్తులు
### బోనాలతో ఊరేగింపులు..మొక్కుబడులతో అమ్మవారి దర్శనం



**కూనవరం, మార్చి 20 (ప్రజా జ్యోతి):** పోలవరం జిల్లా కూనవరం మండలం మర్రిగూడెంలో ఉగాది పండుగను పురస్కరించుకుని గురు వారం ముత్యాలమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఈ జాతరలో గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. భక్తులు బోనాలతో ఊరేగింపుగా గ్రామమంతా తిరిగి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కొబ్బరికాయలు, మేకలు, కోళ్లు వంటి మొక్కుబడులను సమర్పించారు. జాతర సందర్భంగా ఆలయం వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా కనిపించింది. అలాగే ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.జాతర నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కూనవరం పోలీస్ శాఖ కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీ కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టి వాహనాల రాకపోకలను నియంత్రించారు. మొత్తం మీద జాతర ఉత్సాహభరితంగా, భక్తి వాతావరణంలో కొనసాగింది.

# ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) ఈద్ ముబారక్, శుభాకాంక్షలు తెలిపిన,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరుణం రామ్మోహన్ చౌదరి..



**కంబదూరు మార్చి 20 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, :** కళ్యాణదుర్గం నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సోదరుల కు మరియు టిడిపి ముస్లిం మైనారిటీ కుటుంబ సభ్యులకు ఈద్–ఉల్–ఫితర్ (రంజాన్) పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరుణం రామ్మోహన్ చౌదరి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉన్న కఠిన ఉపవాసాలు ప్రార్థనలను అల్లాహ్ స్వీకరించి, మీకు సుఖ సంతోషాలను పంచాలని మరియు అల్లాహ్ యొక్క కరుణతో జీవితంలోని అన్ని సమస్యలు తొలగిపోయి ప్రశాంతమైన సంతోషకరమైన జీవితాన్ని అందించాలని మనసారా కోరుకుంటూ ముస్లిం మైనార్టీ సోదరులకు మరియు వారి కుటుంబ సభ్యులందరికీ రంజాన్ పర్వదిన సందర్భంగా ఈద్ ముబారక్ తెలిపారు.

# శుక్రవారపు ఉపవాస ప్రార్ధనలు. క్రిష్టిపాడు





**దొర్నిపాడు. ప్రజాజ్యోతి మార్చి 20 (టి. అఖిల్ రిపోర్టర్ ) :** దేవుని ఉపవాస ప్రార్థన అంటే దేవునిపై సంపూర్ణ విశ్వాసంతో, భక్తితో ఆహారం, పానీయాలను నిరాకరించి, ప్రార్థన మరియు దేవుని వాక్యంలో గడపడం. ఇది శారీరక ఆకలిని చంపుకుంటూ, ఆత్మీయ బలహీనతలను జయించడానికి, దేవుని చిత్తాన్ని తెలుసుకోవడానికి, పాప క్షమాపణకు మరియు ప్రత్యేక కార్యాల నిమిత్తం చేసే నిష్కల్మషమైన ప్రార్థన. క్రైస్తవులు పాటించే 40 రోజుల పవిత్ర ఉపవాస ప్రార్థనకాలం అరణ్యంలో ఏసు క్రీస్తు చేసిన 40 రోజుల ఉపవాసన్ని స్మరిస్తూ పాశ్చాత్త చర్చిలలో ఈ సమయంలో భక్తి శ్రద్దలతో ఉపవాసం దాన ధర్మాలు చేస్తారు. ఆదివారలు మినహాయించి మొత్తం. 40 రోజుల పాటు భక్తులు తమను తాము. దేవునికి సమర్పించుకుంటారు. దేవుని ఆశీర్వాద భోజనం అందరికి పంచి పెట్టి దేవుని ఆశీర్వాదం పొంది ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపవాసంతో ఉన్న క్రైస్తవులు. సంఘ పెద్దలు మరియు పాస్టర్. స్వర్ణ ప్రభాకర్ మరియు గురులమ్మ గారు రత్నమ్మ పాల్గొన్నారు.

## ఉగాది పర్వదినాన ఆత్మీయ విందు ఇచ్చిన ఉల్లి సుబ్బరాయుడు.



**శిరివెళ్ళ మార్చి 20 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మండల మాజీ కన్వీనర్ ప్రముఖులు ఉల్లి సుబ్బరాయుడు ఉగాది పర్వదినాన బంధుమిత్రులకు ఆత్మీయులకు శ్రేయోభిలాషులకు ఆత్మీయ విందుని ఏర్పాటు చేశారు. గ్రామంలోని పొలిమేర దేవతలైన మారెమ్మ తల్లికి పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉల్లి సుబ్బరాయుడు కుటుంబ సమేతంగా మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తన గృహంలో ఏర్పాటు చేసిన విందుకు పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు ప్రముఖులు జర్నలిస్టులు, పెద్ద సంఖ్యలో హాజరై విందులో పాల్గొని ఆతిథ్యాన్ని స్వీకరించారు. మండల వ్యాప్తంగా అందరికీ సుపరిచితంగా స్నేహపూర్వకంగా సోదర భావంగా మెలిగే ఉల్లి సుబ్బరాయుడు ఆత్మీయ విందుకు పార్టీలకతీతంగా ప్రముఖులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరు కావడం గమనార్హం.

## ఘనంగా గ్రామదేవతలకు పూజలు.



**రుద్రవరం మార్చి 20 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం గ్రామ పొలిమేరలో పంట పొలాల్లో గల సుంకులమ్మ గుడికి ఉగాది పండుగ మరుసటి రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో రుద్రవరం మండల పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రుద్రవరం, కొత్తపల్లె, కొత్తూరు గ్రామ ప్రజలు బోనాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి వారి వారి మొక్కులు చెల్లించుకుంటారు. పూర్వకాలం నుండి ఉగాది మరుసటి రోజు పూజలు నిర్వహించడం ఆనవాయితీగా ఉంది. అయితే ఆలయానికి రహదారి లేక భక్తులు అవస్థలు పడుతూ అక్కడికి చేరుకోవలసి వస్తుంది. పూర్వం ఎద్దుల బండ్లలో దేవస్థానం వద్దకు చేరుకునేవారు కానీ ఇప్పుడు నడక దారికూడా లేక పొలాలలో నడుస్తూ ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడికి ఎద్దుల బండ్ల మీదనే చాలా మంది వెళ్ళటం విశేషం. మరికొంత మంది ట్రాక్టర్లు మరియు మోటారు సైకిల్ లలో ఇక్కడికి చేరుకుంటారు. రహదారి సౌకర్యం కల్పించాలని భక్తులు కోరుతున్నారు. రహదారి సౌకర్యం కల్పించడం ద్వారా భక్తులకు ఇబ్బందులు తగ్గుతాయని వారు అభిప్రాయపడుతున్నారు.

## బి నాగిరెడ్డి పల్లెలో ఉగాది పండుగ సందర్భంగా క్రీడా పోటీలు....



**రుద్రవరం మార్చి 20 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండల పరిధిలోని బి నాగిరెడ్డి పల్లి గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా పలు క్రీడా పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ పలు క్రీడల్లో భాగంగా బైకు స్లో పందెం లో దాదాపు 30 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.మొదటి విజేతగా మజ్జిగ సురేష్ ద్వితీయ విజేతగా చరన్ గెలుపొందారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా వెయ్యి రూపాయలు రెండో బహుమతిగా 500 రూపాయలు అందజేయడం జరిగినదని క్రీడ నిర్వాహకులు బండి వెంకటకృష్ణ నరేష్ బైరెడ్డి లు తెలిపారు.

## నిషేధిత భూములపై కలెక్టర్ ఫోకస్



**బాపట్ల మార్చి 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లాలో 22ఏ నిషేధిత భూముల జాబితా నుంచి అర్హమైన భూములను చట్టబద్ధంగా తొలగించేందుకు చర్యలు వేగవంతం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ, తెలిపారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇప్పటికే నిషేధిత భూముల జాబితా నుంచి సుమారు 530 ఎకరాలను తొలగించామని కలెక్టర్ వెల్లడించారు. భూములను జాబితా నుంచి తొలగించి యజమాన్య హక్కులు కల్పించాలని కోరుతూ మొత్తం 1,406 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, విచారణ అనంతరం జిల్లా స్థాయి కమిటీలో తగిన నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు.అలాగే, మరో 876 దరఖాస్తులు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నాయని, వాటినీ దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ఈ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు.అనుబంధ శాఖల అధికారులు పూర్తి వివరాలతో, అవసరమైన దస్త్రాలతో సమావేశాలకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో డీఆర్ఓ జి. గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## సుకుమావిడిలో ఘనంగా ఆంజనేయ స్వామి మహోత్సవం

### -పొల్లూరు వారి సహకారంతో 600 మందికి అన్నదానం.





**మోతిగూడెం ప్రజాజ్యోతి మార్చి 20 :** మోతుగూడెం పరిధిలోని సుకుమావిడి గ్రామంలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో, పొల్లూరు వారి సహాయ సహకారాలతో శ్రీ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అయినవిల్లి కుమార స్వామి శరణం గారు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, హోమ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు.గ్రామంలోని భక్తుల సమక్షంలో జరిగిన ఈ మహోత్సవంలో, దాతలు కి.శేషు. మద్దు అప్పలనాయుడు గారి జ్ఞాపకార్థం రెడ్డి త్రిమూర్తులు-- లీలావతి దంపతులు ఆంజనేయ స్వామి విగ్రహాన్ని సమర్పించారు. ప్రతిష్ట అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయగా, సుమారు 600 మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు సతీష్ కుమార్, శివరామకృష్ణ, పేపకాయల శ్రీను, గోవిందరాజు, ఎం.ఆర్.వి. రమణ, సిహెచ్. రమేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, భక్తులు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఐక్యతతోనే దైవ సేవకుల సమస్యల పరిష్కారం

### పోలవరం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు

### సీతాపురంలో ఘనంగా జిల్లా స్థాయి సమావేశం





**ఎటపాక, మార్చి 20 (ప్రజాజ్యోతి):** దైవజనులందరూ ఐక్యతతో ముందుకు సాగితేనే సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం సాధ్యమవుతుందని పోలవరం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ బిషప్ డాక్టర్ చంద్రపాల్ ఇర్లపాటి అన్నారు. ఎటపాక మండలం సీతాపురంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక దైవజనులు కృపారత్నం, మోజస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో దైవజనులు ఎదుర్కొనే ప్రతి సమస్య పరిష్కారానికి అసోసియేషన్ కట్టుబడి పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ప్రతి చర్చిని తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఫెలోషిప్ సహాయాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా జనరల్ సెక్రటరీ రెవరెండ్ సామ్యూల్ స్వరూప్ మాట్లాడుతూ... త్వరలోనే జిల్లా కార్యవర్గం 12 మండలాల్లో పర్యటించి, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు చేపడతామని చెప్పారు. జిల్లా గౌరవ సలహాదారుడు బ్రదర్ లేవీ బర్నబాస్ మాట్లాడుతూ... క్రైస్తవ సేవకులపై జరుగుతున్న దాడులు, వివాదాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు, ఎటపాక మండల ప్రతినిధులు, వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో దైవజనులు, విశ్వాసులు పాల్గొన్నారు. సంఘ ఐక్యతతో అభివృద్ధి సాధ్యమని నాయకులు పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు శక్తి యాప్ పై అవగాహన సదస్సు





**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** ఆమదాలవలస మండలం తోగరం గ్రామంలో శ్రీకాకుళం శక్తి టీం టు ఇంచార్జ్ ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ,హెచ్ సి శ్రీనివాసులు తోగరం జడ్పీహెచ్ స్కూల్లో గల 8,9 వ విద్యార్థిని విద్యార్థులకు భద్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీమ్ ఇంచార్జి ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ ,శ్రీనివాసులు అవగాహన కల్పించారు. ఈ మేరకు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకో వడం గురించి, మహిళలకు పిల్లలకు ఏవిధంగా ఉపయోగించాలి అనే విషయాన్ని, సైబర్ క్రైమ్, వుమెన్ హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి, విద్యార్థులకు తెలియజేశారు. వీటితోపాటు పోక్సో చట్టం గురించి, సెల్ఫ్ డిఫెన్స్ గురించి పిల్లలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఈ శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని శక్తి టీం 2 సభ్యులు తెలియజేశారు. అన్ని రకాల హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. మహిళలకు , చిన్నారులకు భద్రత కోసం ఈ యాప్ ఎంతో ఉపయోగడుతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ తమ మొబైల్ లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని అవసరమైనప్పుడు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్, ఫాకల్టీ, టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరీమణులకు రంజాన్ తోఫా పంపిణీ

### - రంజాన్ ముస్లిం సోదరులకు పవిత్రమైన పండుగ

### - సెంట్రల్ నియోజకవర్గంలో అన్ని మతాల ప్రజలు సోదరభావంతో ఉండటం గర్వకారణం

### - రంజాన్ పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలి

### - ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం, తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో రంజాన్ సందర్భంగా 57వ డివిజన్ , న్యూ ఆర్.ఆర్ పేట ప్రాంతంలో ముస్లిం సోదరిమణులు రంజాన్ తోఫా ,చీరలు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ బోండా ఉమా మహేశ్వరరావు ఆదేశాలతో నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణరావు ఆధ్వర్యంలో, యువనాయకుడు బోండా రవితేజ చేతుల మీదుగా రంజాన్ తోఫాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ రంజాన్ ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన పండుగ అని అన్నారు. స్తానిక ఎమ్మెల్యే బోండా ఉమా ఎల్లవేళలా ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నారన్నారు. పండుగలు అనేవి మత భేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఆనందంగా జరుపుకోవాల్సినవని తెలిపారు .రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరీమణులకు అవసరమైన సరుకులతో కూడిన తోఫాలను అందించడం ద్వారా వారి ముఖాల్లో సంతోషాన్ని నింపడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా యువనాయకుడు బోండా రవితేజ మాట్లాడుతూ ఈ పవిత్రమైన పండుగ పరస్పర ప్రేమాభిమానాలతో జీవించాలన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో అన్ని మతాల ప్రజలు సోదరభావంతో ఉండటం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో గంటాకృష్ణమోహన్, ఎరుబోతు శ్రావణి, నాగుల మీరా, ఎరుబోతు కనకరావు, నవనీతం సాంబశివరావు, ఎన్ అప్పలనాయుడు,డాక్టర్ శ్రీనివాస్ ,బాజీ ,సికిందర్ , మాదాల తిరుపతిరావు, బోని నాని, బాడిత మహేష్, కబీర్, మచ్చా ఇమాన్యుల్, రవి వాడల్లమూడి, దువ్వాన రాజు, ముని అప్పల స్వామి,అయ్యప్ప ,సుత్తి, ఈశ్వరి,రాణి, సరోజా,సాయి జరీనా,దుర్గ మరియు ముస్లిం సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పజా దర్బార్‌తో సమస్యల పరిష్కారం

### -- ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల మార్చి 20 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి :** బాపట్ల నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం సాగు మరియు మురుగునీటి పారుదల వ్యవస్థలను ప్రక్షాళన చేయడమే ప్రభుత్వ లక్ష్యమని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు స్పష్టం చేశారు. శుక్రవారం బాపట్ల పట్టణ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోని విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ (పి–4) కార్యాలయంలో ఇరిగేషన్ మరియు డ్రైనేజీ శాఖల అధికారులతో ఆయన కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కాలువలు, డ్రైనేజీ వ్యవస్థల పరిస్థితిపై సమగ్రంగా చర్చించిన ఎమ్మెల్యే, సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టాలని సూచించారు.అనంతరం అదే కార్యాలయంలో 'ప్రజా దర్బార్' (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే, నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి భారీగా తరలివచ్చిన ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించారు. వ్యక్తిగత సమస్యలతో పాటు గ్రామాల మౌలిక వసతుల సమస్యలను ఓర్పుతో విన్న ఆయన, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే పరిష్కారం చూపాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడమే ప్రజా దర్బార్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి ఫిర్యాదును పరిష్కరించే వరకు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

# వైభవంగా సుంకులమ్మ తల్లి సుడిబండి కార్యక్రమం ముఖ్య అతిథిగా భూపేష్ రెడ్డి

**మార్చి 20 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం :** మైలవరం మండలంలోని వద్దిరాల గ్రామంలో శ్రీ సుంకులమ్మ తల్లి జాతర సందర్భంగా సుడిబండి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామస్థులు, భక్తులు భారీగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సుడిబండి కార్యక్రమాన్ని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి జాతర కార్యక్రమాలను వీక్షించారు.గ్రామంలో జరిగిన ఈ సుడిబండి





కార్యక్రమాన్ని చూసేందుకు పరిసర గ్రామాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాజీ మంత్రి డా. మేరుగ నాగార్జున ఆధ్వర్యంలో నాయకుల బృందం

-- తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్

**బాపట్ల మార్చి 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులపై జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేస్తూ పార్టీ నాయకులు జిల్లా పోలీస్ అధికారులను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో బాపట్ల జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున ఆధ్వర్యంలో నాయకుల బృందం జిల్లా ఎస్పీ ని కలిసి అధికారికంగా ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల సమన్వయకర్త, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగ మోహన్ కృష్ణ , పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన్ రెడ్డి, వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు పాల్గొన్నారు. అలాగే పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు కూడా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జిల్లాలో వైఎస్సార్‌సీపీకి చెందిన కార్యకర్తలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. ఇటువంటి ఘటనలు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పార్టీ కార్యకర్తలకు రక్షణ కల్పించాలని ఎస్పీ ని కోరారు.దీనిపై స్పందించిన ఎస్పీ ఫిర్యాదును స్వీకరించి, జరిగిన ఘటనలపై సమగ్ర విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.పార్టీ కార్యకర్తల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఇటువంటి ఘటనలు



పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, ఎంపీపీ చిన్నపోతుల హరి, వడ్డే మొక్కల డేవిడ్ తదితరు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# బాపట్లలో వైఎస్సార్‌సీపీ నాయకులపై దాడులు

-- ఎస్పీకి ఫిర్యాదు

విజయమ్మ పై చేతబడి చేసిన షర్మిలా!

విజయమ్మను వశ పరుచుకుని జగన్ పై అపనిందలు.

షర్మిల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్ ఈ సి సభ్యుడు సత్య సాయినాథ్ శర్మ.

ఆస్తుల కోసం తల్లిని కొడుకును విడదీస్తున్న షర్మిల.

అఫిడవిట్లోనే అబద్ధాలు.



**మార్చి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** వైయస్ రాజశేఖర్ రెడ్డి సతీమణి జగన్ మోహన్ రెడ్డి మాతృమూర్తి వైయస్ విజయమ్మను తన కుమార్తె షర్మిల జగన్ మోహన్ రెడ్డి ఆస్తుల కోసం చేతబడి చేసి వశపరచుకుని తప్పుడు వాంగ్మూలాలు అబద్దాల మాటలు చెప్పిస్తూ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టను దిగదార్చడానికి కూటమిలోని కొందరు పెద్దలతో కలిపి షర్మిల కుట్ర పన్నుతున్నారని వైసిపి రాష్ట్ర ఎస్ఈసి సి సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ షర్మిల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కమలాపురంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోలి ఆయన మాట్లాడారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డీ పై రోజురోజుకు ప్రజల్లో పెరుగుతున్న ప్రజాధరణను చూసి జీర్ణించుకోలేని కూటములోని కొందరు నాయకులు షర్మిలను రెచ్చగొట్టి విజయమ్మ చేత జగన్మోహన్ రెడ్డి పై తప్పుడు ప్రచారం చేయించడానికి ప్రణాళికలు రచించారన్నారు. ఇదే అదునుగా తీసుకున్న షర్మిల తన తల్లి విజయమ్మను తన వైపు తిప్పుకొనడానికి చేతబడి చేసి మత్తుమందు చల్లి తన వైపు తిప్పుకొని జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా కోర్టులలో తప్పుడు వాంగ్మూలాలు ఇప్పిస్తూ కూటమి నాయకులను సంతోషపరుస్తూ శునకానందం పొందుతోందని ఆయన ఎద్దేవా చేశారు. చెన్నైలోని ట్రిబ్యునల్ లో ఇచ్చిన విజయమ్మ అఫిడబిట్ ను సైతం షర్మిల విజయమ్మను లోబరుచుకొని కూటమి నాయకులతో ఆమె సంప్రదించి వ్రాయించి చెన్నైలోని ట్రిబ్యునల్ కోర్టులో సమర్పించినట్లుగా ఉందన్నారు. విజయమ్మ మీద చేతబడిని ఆమె మీద ప్రయోగించి ఉన్న మత్తుమందుని తీసివేస్తే అప్పుడు విజయమ్మ కి వాస్తవ విషయాలు తెలుస్తాయన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి కీర్తి ప్రతిష్టలను మరో వంద కాలాలపాటు శాశ్వతంగా ప్రజల హృదయాలలో ఉండే విధంగా కుమారుడిగా బాధ్యత తీసుకొని జగన్మోహన్ రెడ్డి కష్టపడుతూ ఉంటే ఆస్తుల కోసం షర్మిల జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకులతో చేతులు కలిపి చేస్తున్న కుట్రను దేవుడు క్షమించడన్నారు. విజయమ్మ ట్రిబ్యునల్ కోర్టులో సమర్పించిన అఫీడవిట్ లో పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే 2009లో రాజశేఖర్ రెడ్డి మరణానికి ముందు ఉన్న ఆస్తులన్నీ కుటుంబ కంబైన్డ్ ఆస్తులుగా పేర్కొన్న విషయం మంచి పరిణామం అన్నారు. ఎందుకంటే 2009కి ముందు షర్మిల రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో సభ్యురాలు కాదన్నారు. తన భర్త బ్రతికి ఉండగానే విడాకులు ఇవ్వకుండానే తనకు నచ్చిన వ్యక్తిని వివాహం చేసుకొని వెళ్లిపోయిన షర్మిల రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులుగా ఎలా పరిగణిస్తారని ఆయన ప్రశ్నించారు. విజయమ్మ తన అఫిడవిట్లో చెప్పిన విధంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబ ఆస్తులన్నీ వారి కుటుంబ సభ్యులకి చెందుతాయని స్పష్టంగా చెప్పడం ఇందుకు నిదర్శనం అన్నారు. షర్మిల వైయస్ రాజశేఖర్ రెడ్డి విజయమ్మల కుమార్తె అయినప్పటికీ భారతదేశ వివాహ వ్యవస్థ కుటుంబ చట్ట ప్రకారం కుమార్తెకు వివాహం చేసిన తర్వాత ఆమె తల్లిదండ్రుల కుటుంబంలో సభ్యురాలు కాదనే విషయం స్పష్టంగా చెబుతోందన్నారు. విజయమ్మ తన అఫీడబిట్ లో పేర్కొన్న విధానాన్ని చూస్తే షర్మిల తమ కుటుంబ సభ్యురాలు కాదని ఆమె చెప్పకనే చెప్పిందని ఆయన పేర్కొన్నారు.ఇక ఆఫిడవిట్ షర్మిల తయారుచేసి పంపించిందని చెప్పడానికి మరొక నిదర్శనం తన కుమారుడికి కుమార్తెకు ఆస్తులలో వాటా కావాలని వారు కూడా వైయస్ కుటుంబ సభ్యులే అని పేర్కొంటూ విజయమ్మ ద్వారా ట్రిబ్యునల్ లో అఫిడబిట్ వేయించిన విధానాన్ని చూస్తేనే అది ప్రణాళికాబద్ధంగా కుట్రపూరితంగా తయారుచేసిన అఫిడవిట్ గా ప్రతి ఒక్కరికి అర్థం అవుతోందన్నారు. విజయమ్మ పేర్కొన్నట్లుగా ఆమె తన వివాహమైన తర్వాత ఆమె పుట్టింటి వారు సంపాదించిన ఆస్తులలో విజయమ్మ కూడా ఆమె అన్నదమ్ములను పుట్టింటి వారిని ఆస్తులలో వాట అడిగిందా? అని ఆయన ప్రశ్నించారు .ఆరోజు విజయమ్మ వాస్తవంగా వారి పుట్టింటి వారిని ఆస్తులలో వాటా అడిగి ఉంటే ఈరోజు విజయమ్మ ఈ అఫిడవిట్ సొంతంగా తానే మనస్ఫూర్తిగా వేసినట్టుగా, చట్టం అందరికీ సమానమేనని తనవరకు ఒక చట్టం తన తర్వాత మరొక చట్టం అమలు చేయడానికి షర్మిల జగన్ మోహన్ రెడ్డి వ్యతిరేక వర్గాలతో కుమ్మక్కై జగన్ ప్రతిష్టను దిగదార్చడానికి చేస్తున్న ప్రయత్నాలు గాలికి కొట్టుకొని పోతాయన్నారు. జగన్మోహన్ రెడ్డికి రోజురోజుకు ప్రజల్లో పెరుగుతున్న ప్రతిష్టను షర్మిల రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి బెంగుళూరులో తన వ్యాపారాల ద్వారా సంపాదించిన ఆస్తులను సైతం తనకు కావాలని విజయమ్మ ద్వారా షర్మిల చెప్పించుకోవడం చూస్తా ఉంటే విజయమ్మపై షర్మిల ఖచ్చితంగా వశపరచుకునే ప్రయోగం చేసిందని తెలుస్తోందన్నారు. సరస్వతీ సిమెంట్స్ యలహంక భూమి షర్మిలాకు వివాహమైన తర్వాత సంపాదించినవి అయినప్పుడు అవి షర్మిలాకు ఏ విధంగా వర్తిస్తాయో ఆమె చెప్పాలన్నారు. ఇప్పుడు షర్మిల విజయమ్మను వశపరచుకొని ఆస్తుల కోసం ఇప్పిస్తున్న తప్పుడు వాంగ్మూలాలు చూస్తా ఉంటే మన రాష్ట్రంలో కూటమి నాయకులతో షర్మిల మాట్లాడి కుమార్తె వివాహం అయిన తర్వాత కూడా వారి కుటుంబ సభ్యులు సంపాదించుకునే ఆస్తులలో కుమార్తెకు బాగం ఉండే విధంగా రాష్ట్ర శాసనసభ ద్వారా చట్టం చేపించడానికి ప్రయత్నం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికైనా షర్మిల కూటమి నాయకుల ప్రలోభాలకు లొంగకుండా వైయస్ రాజశేఖర్ రెడ్డి కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేయడానికి జగన్మోహన్ రెడ్డికి క్షమాపణలు చెప్పి ఆయనతో కలిసి పని చేయాలని సాయినాథ్ శర్మ సూచించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైఎస్సార్సీపీ రాష్ట్ర యూవజన విబాగం ప్రదాన కార్యదర్శీ కాటసాని ఓబుల్ రెడ్డి



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 20 :** బనగానపల్లె పట్టణం అవుకు మెట్ట షియా ఇభాదత్ ఖానా నిర్వాహకుల ఆహ్వానం మేరకు రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి గారు........

మత గురువు మౌలానా ఔన మహమ్మద్ గారికి శాలువ కప్పి పూలమాలతో సత్కరించిన కాటసాని ఓబుల్ రెడ్డి గారు....

నెల రోజులు పాటు కఠోర ఉపవాస దీక్షలు.....

రంజాన్ అంటే ఉపవాసం మాత్రమే కాదు...

మనసు శుద్ధి, దయ, సహనం నేర్పే పవిత్ర మాసం ????

బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం సోదర, సోదరీమ ణులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కాటసాని ఓబుల్ రెడ్డి గారు.....

ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,అంబటి రవికుమార్ రెడ్డి,పాపిరెడ్డి సుదర్శన్ రెడ్డి,మౌజన్ మూర్తుజా హుస్సేన్,విశ్రాంత అధికారి హుస్సేన్ బేగ్,హాజీ హుస్సేన్, సబ్దర్ హుస్సేన్,అలీ అబ్బాస్,మహమ్మద్ భాషా,మెకానిక్ అబెద్ హుస్సేన్,ఆదిల్ హుస్సేన్,అమీర్ హుస్సేన్, మహేది హుస్సేన్, సాదక్ అలీ తదితరులు పాల్గొన్నారు



# అహోబిలంలో టిటి క్రీడాకారిణి నైనా జైస్వాల్ పూజలు..



**ఆళ్లగడ్డ మార్చి 20 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి, బాలమేధావి నైనా జైస్వాల్ శుక్రవారం సందడి చేశారు. దిగువ ఎగువ అహోబిలం క్షేత్రాలను ఆమె దర్శించుకుని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆమెకు స్వాగతం పలికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి అష్టోత్తర పూజలు, శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు.

# శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణ భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బీవీ



**నందవరం మార్చ్ 20(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలో ని నాగలదిన్నె గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణ భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి. దేవాలయ నిర్మాణం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే పాల్గొని, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు మంత్రి నారా లోకేష్ గారి క్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు మరియు అర్చనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, పీఏసీఎస్ అధ్యక్షులు, టీడీపీ మండల నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురవ మల్లయ్య, దేశాయి మాధవరావు, ముగతి ఈరన్న గౌడ్, మండల కన్వీనర్ ఖాసీంవలి, రైస్ మిల్ నారాయణ రెడ్డి, డాక్టర్ ఈరన్న, కిషోర్,మరియు పార్టీ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అఖిల ప్రియ





**శిరివెళ్ళ మార్చి 20 ప్రజా జ్యోతి న్యూస్ :** శిరివెళ్ళ మండలం గోవింద పల్లె గ్రామంలో పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు గ్రామ టిడిపి నాయకుడు రవి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# 49వ డివిజన్‌లో కమిషనర్ రాకేష్ చంద్ర మార్నింగ్ విజిట్



**కడప ప్రజాజ్యోతి మార్చి 20 :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ రాకేష్ చంద్ర నిన్న మార్నింగ్ విజిట్‌లో భాగంగా 49వ డివిజన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారుల స్వీపింగ్ పనులు, ఆ ప్రాంతంలో కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. పనితీరును సమీక్షించి సిబ్బందికి అవసరమైన సూచనలు అందజేశారు. అదేవిధంగా బిల్డప్ సర్కిల్ వద్ద రంజాన్ ప్రార్థనల కోసం ఈద్గా వద్ద జరుగుతున్న ఏర్పాట్లను కమిషనర్ సమీక్షించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను సమర్థవంతంగా కల్పించాలని సూచించారు.పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశించారు. రంజాన్ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు మరింత మెరుగ్గా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రెస్ మీట్...!



**మార్చి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో ఉద్యోగాల నియామకాలు చేపట్టింది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ కచ్చితంగా ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నారు. పరిశ్రమల్లో కూడా ఉద్యోగాల భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పెట్టుబడులు పెట్టే వాళ్లను ప్రోత్సహిస్తున్నారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఒక్క సచివాలయ ఉద్యోగులను తప్ప ఒక్కరికి ఒక్క ఉద్యోగం కల్పించలేదు. గ్రూప్ -1, గ్రూప్ -2 లలో పెద్ద ఎత్తున 10,060 ఖాళీలు భర్తీ చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే రంజాన్ పండుగను ప్రజలందరూ సంతోషంగా చేసుకోవాలి. అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.

# రంజాన్ పండుగకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

## -- బాపట్ల ఎస్పీ



**బాపట్ల మార్చి 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ఈద్ ఉల్ ఫితర్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు జిల్లాలో అన్ని విధాలుగా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. రంజాన్ ఉపవాసాలు ముగించుకుని పండుగను జరుపుకోబోతున్న ముస్లిం సోదర, సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.పండుగ సందర్భంగా జిల్లాలోని మసీదులు, ఈద్గాహ్‌ల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కీలక ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా ఉంచుతున్నామని, సోషల్ మీడియా వేదికలపై కూడా ప్రత్యేకంగా పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు.ఎవరైనా వదంతులు వ్యాప్తి చేసి శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు పరస్పర గౌరవంతో, శాంతియుతంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని సూచించారు.

# రంజాన్ ఈద్ ముబారక్, శుభాకాంక్షలు తెలిపిన టిడిపి మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు కార్పెంటర్ మెహబూబ్..



**కంబదూరు మార్చి 20 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** : కంబదూరు మండల ముస్లిం మైనార్టీ సోదరులకు మరియు టిడిపి ముస్లిం మైనార్టీ కుటుంబ సభ్యులకు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు కార్పెంటర్ మెహబూబ్, ఆయన మాట్లాడుతూ ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా అల్లాహ్ మీకు, మీ కుటుంబ సభ్యులందరికి అంతా మంచి చేయాలని, మీ జీవితంలోని అన్ని సమస్యలు తొలగిపోయి ప్రశాంతమైన జీవితాన్ని అల్లాహ్ అందించాలని కోరుకుంటూ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కంబగిరిస్వామి ఆలయంలో సొంత నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 20 :** బనగానపల్లె నియోజకవర్గంలోని ఎర్రమల కొండల్లో వెలసిన శ్రీ కంబగిరిస్వామి ఆలయానికి నేడు విచ్చేసి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన మంత్రి గతంలో ఇచ్చిన హామీ మేరకు సొంత నిధులు రూ. 15 లక్షలు వెచ్చించి 1000 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆ ప్లాంట్ ను ఆలయంలో ఏర్పాటు చేసిన మంత్రి అనంతరం స్వామివారి కళ్యాణోత్సవంకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించిన మంత్రి... ఈ కార్యక్రమంలో పాల్గొన్న అవుకు మండల టీడీపీ అధ్యక్షులు ఉగ్రసేనారెడ్డి గారు

# ఘనంగా శ్రీ గోగులమ్మ జాతర

## శాస్త్రోత్తంగా అమ్మవారికి పూజలు

**పోదూరు, ( ప్రజా జ్యోతి ), - మార్చి-20 :** భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి.. పోదూరు మండలం కవిటం గ్రామంలో మహిమతో కొలువుధీరిన శ్రీ గోగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. గురువారం ఉదయం వేద పండితులు అభిషేకాలు, కుంకుమ పూజలు శాస్త్రోత్తంగా నిర్వహించారు. అనంతరం 11 గంటల నుండి గరగళ నృత్యాలు మేళతాళాలు, బాణసంచా నడుమ అమ్మవారిని పురవీధుల్లో ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు. వీధి దీపాలు పుష్పాలంకరణతో ఆలయ ప్రాంగణం ఆకర్షణీంగా నిలిచింది. వివిధ వేషదారణలతో గరగల నృత్యములతో భారీ ఊరేంగింపు, 22న సాయంత్రం మహా అన్నసమారాధన నిర్వహించనున్నారు. యావన్మంది భక్తులు కుటుంబసమేతంగా విచ్చేసి అమ్మ వారి అన్నప్రసాదములు స్వీకరించాలని, ఈ అన్నసమారాధనకు



విరాళాలు ఇచ్చుదాతలు ఆలయ కమిటి భైరెత్తి వేంకటేశ్వర శ్రీనివాస్ 9490983855, పైపూరి బాల వెంకట సత్యనారాయణ 9908407561 నంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ జాతరకు భైరెత్తి వేంకటేశ్వరశ్రీనివాస్ (ప్రెసిడెంట్), పైపూరి కాశీ విశ్వేశ్వరరావు(వైస్ ప్రెసిడెంట్),పైపూరి బాలవెంకటసత్యన్నారాయుడు



(సెక్రటరీ),పోలిగెట్టె హరికృష్ణ (జాయింట్ సెక్రటరీ),పోనిశెట్టు హనుమంత్ (ట్రెజరర్),పోలిశెట్టి కోటేశ్వరరావు, పోలిశెట్టి శ్రీనివాసు, పోలిశెట్టి శంకర్రావు. పై పూరి త్రినాథ నా గ్ధ?ంవరరావు, సంగడి పో సంతోష్ కుమార్,చైత్తి ఎల్లాప్రసాద్ కుమార్ తదితల్లి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# నేటి నుంచి రామేశ్వరం శక్తి జాతర ..





## పెద్దమ్మ చిన్నమ్మల ఉత్సవాల కు సర్వం సిద్ధం..!

**మార్చి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** చారిత్రక పుణ్యక్షేత్రమైన రామేశ్వరంలో గ్రామ దేవతలు చిన్నమ్మ, పెద్దమ్మల జాతర మహోత్సవానికి రంగం సిద్ధమైంది. ఐదేళ్ల తర్వాత అత్యంత వైభవంగా జరిగే ఈ వేడుకను వీక్షించేందుకు భక్తులు వేచి చూస్తున్నారు. నేటి సాయంత్రం నుంచి ప్రారంభమయ్యే ఈ జాతరలో సంప్రదాయ క్రతువులకు ప్రాధాన్యత ఇస్తూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మట్టి రూపంలో కొలువుదీరనున్న అమ్మవార్లు నేటి సాయంత్రం 4 గంటల నుంచే అమ్మవార్ల విగ్రహాల తయారీ ప్రక్రియ వైభవంగా మొదలవుతుంది. రాత్రి 10 గంటల సమయంలో కోనేటి నరసింహా రెడ్డి వంశీయులు ఆజ్ఞాపించిన అనంతరం, కుమ్మరి కులస్థులు పూర్తి సంప్రదాయబద్ధంగా మట్టితో అమ్మవార్ల విగ్రహాలను తీర్చిదిద్దుతారు.

**కోనేటి వంశీయుల సారథ్యంలో ఉత్సవం :** అమ్మవార్ల విగ్రహ తయారీ పూర్తయ్యాక, కోనేటి వంశీయుల నివాసం నుంచి మంగళవాయిద్యాల నడుమ పంచలోహ పీఠాలను ఊరేగింపుగా దేవతామూర్తుల వద్దకు తీసుకొస్తారు. ఈ జాతర ఘట్టాలన్నీ కోనేటి వంశోద్ధారకుల పర్యవేక్షణలో, వారి అనుమతితోనే శాస్త్రోక్తంగా జరుగుతాయి. కోనేటి కుటుంబ సభ్యులందరూ కలిసి అమ్మవార్లకు ఫలపుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలను సమర్పిస్తారు. గ్రామ శాంతి కోసం ప్రత్యేక క్రతువు భక్తి పారవశ్యం మధ్య నిర్వహించే బలి కార్యక్రమం ఈ జాతరలో ప్రధాన ఘట్టం. పెద్దమ్మకు దున్నపోతును బలి ఇచ్చిన అనంతరం, ఆ రక్తాన్ని పులగంలో కలిపి రామేశ్వరం గ్రామ వీధులన్నిటా..పొలి.. చల్లుతారు. గ్రామ రక్షణ కోసం, దుష్టశక్తుల నివారణ కోసం ఈ క్రతువు నిర్వహిస్తారు. అనంతరం గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున మేకలు, పొట్టేళ్లు, నాటుకోళ్లను మొక్కుబడిగా సమర్పించుకుంటారు. జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేశారు. రామేశ్వరం పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతున్నాయి.

# విజయమ్మ వ్యాఖ్యలకు దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే రాచమల్లు!

**మార్చి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి శుక్రవారం స్థానిక దొరసాని పల్లె లోని ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సతీమణి వైఎస్ విజయమ్మ జగన్ తన మేనల్లుడు, మేనకోడలు కు అన్యాయం చేస్తున్నారని తెలపడం సరి కాదన్నారు. 2009లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి బ్రతికున్న సమయం లోనే ఇరువురికి ఆస్తి సమానంగా ఆస్తి పంచారని తెలిపిన ఆమె అది ఆస్తి పంపకం కాదనడం బాధాకరమన్నారు. విజయమ్మ తనకు తల్లితో సమానమని, ఈ నేపథ్యంలో ఆస్తిని కుమారుడికి, కుమార్తె కు సమానంగా ఇస్తే కొడుకు, కోడలు అంగీకరించడం వారి గొప్ప మనస్సు కాదా



తల్లి అన్నారు. షర్మిల వివాహమైన 30 సంవత్సరాల తరువాత కూడా ఆమెకు జగన్ స్వార్జితం నుండి కొంత మొత్తం ఇస్తానని ఎంఓయు చేశారని, కానీ షర్మిల ఆ తర్వాత జగన్ కు వ్యతిరేకంగా వుండే కాంగ్రెస్ పార్టీ తో కలవడం, ఇంటి సమస్య బయట పెట్టి జగన్ ను ఇబ్బంది పెట్టడం, మరో విషయం జగన్ ఆస్తులను ఈడి అటాచ్ చేసి పంపకం లేదా అమ్మకం చేయరాదని తెలిపిన విషయం గమనించాలన్నారు. అదే విధంగా ఈడి కేవలం జగన్ ఆస్తులే ఈడి అటాచ్ చేసి షర్మిల ఆస్తులు చేయ లేదంటే ఆస్తులు పంపకం అయినట్లు కాదా అని ప్రశ్నించారు. సామాజిక న్యాయం ప్రకారం విజయమ్మ సమస్య పరిష్కరించడం కానీ, న్యాయ ప్రకారం అయితే ప్రస్తుతం కోర్టు తీర్పు వచ్చే వరకు ఆగాలన్నారు. ఒకవైపు సునీతమ్మ, మరోవైపు షర్మిలమ్మ జగన్ ను విమర్శిస్తుంటే షర్మిల కు ఇబ్బంది రాకుండ విజయమ్మ మద్దతివ్వడం బాధాకరమన్నారు. జగన్ వ్యక్తిత్వ హననం మరోసారి చేస్తే వైసీపీ కుటుంబ సభ్యులు సహించరన్నారు. తాను మరోసారి ఇలా పునరావృతమైతే నిజాలు వెల్లడిస్తానని స్పష్టం చేశారు.

# పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

## -- గ్రీవెన్స్ డేలో ఎస్పీ వకుల్ జిందల్

**గుంటూరు మార్చి 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** పోలీస్ సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే పోలీస్ స్టాఫ్ గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సిబ్బంది వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న సిబ్బంది తమ సమస్యలను నేరుగా తెలియజేసుకునే వేదికగా గ్రీవెన్స్ డే ఉపయోగపడుతుందని చెప్పారు. అందిన వినతులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. శాఖాపరమైన చర్యలు ఎదుర్కొన్న సిబ్బందిపై సమగ్ర విచారణ నిర్వహించి, తగిన విధంగా తిరిగి విధుల్లోకి తీసుకునే చర్యలు చేపడుతున్నామని వివరించారు. పోలీస్ సిబ్బంది తమ విధుల్లో నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణ పాటిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని



సూచించారు. ఒకసారి జరిగిన తప్పిదాలు మళ్లీ పునరావృతం కాకుండా వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ సూచించారు. సిబ్బంది సమస్యలను పరిష్కరించి వారికి అనుకూల వాతావరణం కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# చెల్లికే న్యాయం లేదు.. ప్రజలకు ఎలా..!

### షర్మిల పై ఆరోపణలను ఖండించిన ఇర్ఫాన్.



**మార్చి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** వైఎస్ షర్మిలపై ఇటీవల కొందరు రాజకీయ నాయకులు చేస్తున్న నిరాధార ఆరోపణలు, తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు ఇన్‌చార్జి ఇర్ఫాన్ భాష తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొంత చెల్లికే న్యాయం చేయలేని జగన్ ఇక రాష్ట్ర ప్రజలకు ఏమాత్రం న్యాయం చేస్తాడని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. పార్టీ ఎదుగుదలకు షర్మిల కృషి కీలకం.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ స్థాయికి చేరుకోవడంలో షర్మిల పాత్రను విస్మరించలేమన్నారు. గతంలో పార్టీ సంక్షోభంలో ఉన్న సమయంలో ఆమె చేసిన పాదయాత్ర పార్టీకి పునరుజ్జీవం ఇచ్చిందని గుర్తుచేశారు. వ్యక్తిగత అంశాన్ని రాజకీయంగా మలచడం తగదని, ఒకవైపు ఇది కుటుంబానికి సంబంధించిన వ్యక్తిగత విషయం అని చెబుతూ, మరోవైపు అదే అంశాన్ని మీడియా ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేయడం ద్వంద్వ వైఖరి అని విమర్శించారు. నిజంగా ఇది వ్యక్తిగత అంశమే అయితే, ఆ పరిమితుల్లోనే ఉంచాలని సూచించారు. ప్రశ్నించే హక్కు ప్రతి నాయకుడికుందని, షర్మిల జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్నందున ప్రజా సమస్యలపై ఎవరినైనా ప్రశ్నించే హక్కు ఉందన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రశ్నించినందుకు దానిని డబ్బు లేదా ఆస్తులతో అనుసంధానం చేయడం పూర్తిగా తప్పు అని అన్నారు. కుటుంబ విషయాల్లో జోక్యం అనవసరమని, వైఎస్ రాజశేఖర రెడ్డి కుటుంబంపై తమకు సమాన గౌరవం ఉందని తెలిపారు. అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న విషయాలను వారు స్వయంగా పరిష్కరించుకోవాలని, బయటి వ్యక్తులు జోక్యం చేసుకోవడం సరికాదన్నారు. తప్పుడు ప్రచారాలు మానుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాజకీయ నాయకులకు ఇర్ఫాన్ భాష సూచించారు.

# కాంట్రాక్టు /ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలి.

### సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ



**మదనపల్లె మార్చి 20 ప్రజా జ్యోతి :** కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు/ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను పర్మినెంట్ చేసి,సమాన పనికి సమాన వేతనం అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారుఎన్నికల ముందు కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని ఇచ్చిన హామీలు ఇప్పటివరకు ఉద్యోగులకు సరైనవేతనాలు, సంక్షేమం కల్పించకుండా నిర్లక్ష్యంచేస్తోందని ఆరోపించారు.గత ప్రభుత్వంలో అమలు చేయలేదు. పెరుగుతున్న నిత్యావసర ధరలు, రవాణాఖర్చులు, పెట్రోల్ ధరలతో ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. కూటమి ప్రభుత్వ పథకాలు అమలు చేయడానికి కష్టపడుతున్న కాంట్రాక్టు/ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ,ఇతర కార్మికులు సమ్మె నిర్వహించినప్పుడు రాష్ట్రంలోని కూటమి రాజకీయపార్టీలు మద్దతు ప్రకటించాయి. అప్పటి అధికారపార్టీ విధానాలను తీవ్రంగా విమర్శించాయి. ఉద్యోగుల న్యాయమైనడిమాండ్లకు అండగా నిలుస్తామని హామీలు ఇచ్చాయన్నారు.సంక్షేమ రాజ్యాలు చిరుద్యోగులకు మంచి చేయడానికి అవకాశాలను వెతకాలి గానీ బాధ్యతను తప్పించుకోవడం సమంజసం కాదు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను గుర్తించి రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న చిరుద్యోగులకు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను పర్మినెంట్ చేసి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# రైతులకు కూటమి ప్రభుత్వంలో అధిక ప్రాధాన్యత

### సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు

### . ఉగాది రోజున రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం చాలా సంతోషాన్నిచ్చింది



**తాళ్లపూడి, మార్చి19,ప్రజాజ్యోతి న్యూస్ :** తాడిపూడి గ్రామం నుండి బయ్యవరాన్ని కలిపే పుంత రోడ్డు అధ్వానంగా మారి నాలుగు గ్రామాలకు చెందిన రైతులు తమ పంటపొలాలకు వెళ్లాలన్న వ్యవసాయ పనిముట్లు తీసుకువెళ్లాలన్నా, పండించిన పంటను బయటికి తీసుకురావాలన్న నానా అవస్థలు పడేవారు రైతులు పడుతున్న బాధలను గుర్తించిన సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తో రైతులు పడుతున్న అవస్థలను చర్చించి పుంత రోడ్డుకు నిధులు మంజూరు అయ్యేలా కృషి చేశారు. ఈ సందర్భంగా నామా కొండబాబు గారు మాట్లాడుతూ సుమారు ఒక కిలోమీటర్ మేర రూ 20 లక్షల రూపాయలతో గ్రాంట్ తో పుంత రోడ్డుకు నిధులు మంజూరు అయిన కారణంగా కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించామన్నారు.ఉగాది రోజున రైతుకు మేలు చేసేలా రోడ్డు నిర్మాణ పనులను చేపట్టడం చాలా ఆనందం కలిగించిందన్నారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రహదారుల అభివృద్ధి , గ్రామాలలో సిసి రోడ్లు నిర్మించడం ముఖ్యంగా పుంత రోడ్ల (పొలాలకు వెళ్లే మార్గాలు) పునరుద్ధరణకు ప్రాధాన్యమిస్తూ రైతుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , సంబంధిత అధికారులు ,కార్యకర్తలు,రైతులు గ్రామస్తులు కాంట్రాక్టర్ పాల్గొన్నారు

# క్షేత్ర స్థాయిలో జనసేన బలోపేతమే ధ్యేయం

### : పాతపట్నం నియోజకవర్గ నాయకులు.



**తేది. 20/03/2026.ప్రజాజ్యోతి న్యూస్ :** పాతపట్నం: నియోజకవర్గ అభివృద్ధి, క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా జనసేన పార్టీ అడుగులు వేస్తోందని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు స్పష్టం చేశారు. పాతపట్నం మండలం బడ్డుమఱ్ఱి గ్రామానికి చెందిన నీలాపు మాధవ్ భార్య అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకున్న జనసేన నాయకులు, కార్యకర్తలు ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా గ్రామస్తులు తమ ప్రాంతంలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక జనసేన నాయకులు అందుబాటులో ఉండటం లేదని, సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమతమవుతున్నామని కొందరు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన నాయకులు.కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. పరిష్కారమే లక్ష్యంగా ఉగాది పర్వదినం నుండి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామని నాయకులు ప్రకటించారు. గత కొన్నేళ్లుగా జనసేన గుర్తించిన గ్రామ సమస్యలను కూటమి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. క్షేత్ర స్థాయి కార్యకర్తలను బలోపేతం చేస్తూ, ప్రభుత్వ అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందేలా చూస్తామని పత్రికా పూర్వక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన ప్రోగ్రాం కమిటీ మెంబర్ మిత్తన ప్రసాద్, పాతపట్నం ఏఎంసి డైరెక్టర్ రాము, సిరిపురం సందీప్, నవీన్ మరియు ఇతర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి యువజన సంఘం ఆధ్వర్యములో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడికి ఘన సన్మానం..



**చాగలమఱ్ఱి , మార్చి 20( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల కేంద్రమైన చాగలమఱ్ఱి పట్టణములో ఉగాది సందర్భంగా పండగ వాతావరణం నెలకొంది.శ్రీ వాసవి యువజన సంఘం ఆధ్వర్యములో పూజారి కారంపూడి పవన్ కుమార్ అర్చకత్వములో శ్రీ అభయాంజనేయ స్వామికి విశేష పూజలు జరిపించారు.గురువారం మధ్యాహ్నం పరాభవ నామ సంవత్సరం ఉగాది పండగ సందర్భంగా శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మంద్రు వినోద్ కుమార్ ఆధ్వర్యములో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ స్వగృహానికి వెళ్లి కమిటీ సభ్యులందరూ ఉగాది పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పురవీధుల గుండా అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణకు అడుగడుగున ఘన స్వాగతం పలుకుతూ అయ్యప్ప స్వామి దేవస్థానం చేరుకొని శ్రీ వాసవి యువజన సంఘం ఆధ్వర్యములో విశేష పూజలు జరిపించారు.అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు , కమిటీ సభ్యులు , శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మంద్రు వినోద్ కుమార్ , కమిటీ సభ్యులు ,శ్రీ బుగ్గమల్లేశ్వర స్వామి అన్నాసత్ర దేవస్థానం అధ్యక్షుడు కృష్ణం శివప్రసాద్ , కమిటీ సభ్యులు , అవోప అధ్యక్షుడు సుంకు రాజేష్ , కమిటీ సభ్యులు , ఆర్యవైశ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా దివ్యాంగులకు గాజుల బాబయ్య మాంసం, గుడ్లు పంపిణీ.

### రంజాన్ పవిత్ర స్ఫూర్తి - దివ్యాంగులకు మానవతా ఆర్తి.



**మార్చి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** సర్వసృష్టికర్త అయిన దేవుని దృష్టిలో అందరూ సమానులేనని, తనతోటివ్యక్తులు, నిరుపేదలు, అనాధలు, దివ్యాంగులు ఆకలితో అలమటిస్తుంటే, మనంకడుపునింపుకొని పండగ చేసుకోవడం ఇస్లాం ధర్మానికి విరుద్ధమని, అటువంటి అభాగ్యుల ఆకలి తీర్చేందుకే ప్రతి ముస్లిం తన ఆదాయంలో కొంతభాగం దేవుని పేరు మీదుగా జకాత్, ఫిత్రా రూపంలో నిరుపేదలకు దానధర్మాలు చేయడం ప్రపంచంలోనే సర్వోత్కృష్ణమైన పవిత్ర కార్యమని, అల్లా చూపిన దారిలో పయనిస్తూ, రోటరీపురం కౌన్సిలర్ గాజుల సలీమా, గాజుల బాబయ్య కుటుంబసభ్యులు పండుగ సందర్భంగా దివ్యాంగులకు పోషకాహారమైన మాంసం, కోడిగుడ్లు పంపిణీ చేయడం అభినందనీయమని, వారి సేవాస్ఫూర్తి అందరికీ ఆదర్శమని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనశీలో ఏర్పాటుచేసిన ఒకకార్యక్రమంలో రోటరీపురం నాయకులు గాజుల బాబయ్య కుటుంబ సభ్యులు ఒక్కో కుటుంబానికి కిలో చికెన్, 30 కోడిగుడ్ల చొప్పున 25 మంది వికలాంగులకు పంపిణీ చేశారు. అంతకుమునుపు దివ్యాంగులకు స్వస్థత చేకూరాలని, వారికి ఆయురారోగ్యాలు ప్రాప్తించాలని బాబయ్య తండ్రి గాజులఫకృద్దీన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, గాజుల బాబయ్య కుటుంబ సభ్యులు బాబా ఫక్రుద్దీన్, నౌషాద్, సనా తదితరులు పాల్గొన్నారు.

# కేఎంసి ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి బాధ్యతల స్వీకరణ..!



**మార్చి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** కడప నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి శుక్రవారం సాయంత్రం బాధ్యతలను స్వీకరించారు. అన్ని మున్సిపాలిటీల పాలక మండలి గడువు ముగియడంతో ఆయా మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. ఆ మేరకు కడప నగర పాలక సంస్థలోని ఛాంబర్ లో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం డా. శ్రీధర్ చెరుకూరికి.. నగర పాలక సంస్థ కమిషనర్ రాకేష్ చంద్రం, పలువురు మున్సిపల్ అధికారులు పూల మొక్కల కుండీలను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ పరిధిలో నిర్వహణలో ఉన్న వివిధ పనుల గురించి నగర కమీషనర్.. కెఎంసి ప్రత్యేకాధికారి డా. శ్రీధర్ చెరుకూరి కి వివరించారు.

# నిబంధనలు ప్రకారం ఇసుక తవ్వకాలు జరగాలి అతిక్రమిస్తే చర్యలు తహసిల్దార్ లక్ష్మీ లావణ్య



**తాళ్లపూడి ,మార్చి 20,ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలంలో ఉన్న ఇసుక ర్యాంపులలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధముగా ఇసుక అమ్మకాలు జరపాదని తహసిల్దార్ లక్ష్మీ లావణ్య అన్నారు. ఉదయం 06.00 గం ల నుండి సాయంత్రం 06.00 గం ల వరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరపాలని అన్నారు. డ్రెడ్జింగ్ ఉపయోగించి ఇసుక తవ్వకాలు జరపరాదన్నారు. ఈ నేపథ్యంలోనే ఇసుక ర్యాంపుల వద్ద గ్రామ రెవెన్యూ అధికారులకు డ్యూటీలు విధించడమైనదని, అనుమతి లేని ఇసుక తవ్వకాలు జరుగకుండా పర్యవేక్షించాలని విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు

# కోయిలకుంట్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయండి



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 20 :** కోవెలకుంట్ల పట్టణంలో రానున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ప్రజల దాహార్థి తీర్చేందుకు చలివేంద్రాలను మరియు మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేయాలని వీ౹రూ నాయకుడు అరదేశీ రమేష్ శుక్రవారం కోరారు

# యువకులను మింగేసిన గోదావరి



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,మార్చి 20 :** ఏలూరు జిల్లా,కుక్కునూరు మండలం,వేలేరు గ్రామ పరిధిలో గోదావరి నదిలో ఈతకు వెళ్లిన ఏడుగురు యువకులలో ఐదుగురు అనుకోకుండా నీటిలో మునిగిన విషాదకర సంఘటన చోటుచేసుకుంది.ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా,వారి మృతదేహాలు గుర్తించబడినవి.ఇద్దరు యువకులు ఇంకా గల్లంతై ఉండగా,మరో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారని కుక్కునూరు ఎస్సై రాజారెడ్డి తెలిపారు.మృతులు(మృతదేహాలు లభించిన వారు)1.చెగొంట్ల శ్రీకార గుప్త భద్రాచలం, 2.దగ్గుపాటి నవదీప్ ఉయ్యూరు,3.పొడిచేటి అభిరామ్ భద్రాచలం.గల్లంతైన వారు 1.పాసం సతీష్ కుమార్ మదనపల్లి,2.గొనే తేజాగ్న ఉయ్యూరు.సురక్షితంగా బయటపడ్డ వారు 1.చుండూరి దీపక్ కలిదిండి, 2.గెడ్డం హర్ష వర్ధన్ విజయనగరం. సమాచారం అందుకున్న వెంటనే కుక్కునూరు పోలీసు సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. ఎస్ డి ఆర్ ఎఫ్,ఈ డీ ఆర్ ఎఫ్ బృందాల సహకారంతో గల్లంతైన ఇద్దరి కోసం విస్తృతంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ ఘటనపై కుక్కునూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది.ఈ కేసును సిఐ ఎం.రమేష్ బాబు పరిశీలించారు.ఏలూరు జిల్లా పోలీసు అధికారి శ్రీ కె.ప్రతాప్ శివ కిశోర్ ఎస్పీ స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తూ,శోధన చర్యలను సమన్వయం చేస్తున్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్షలో డివిజన్ స్థాయిలో 5వ ర్యాంకు సాధించిన కారం నిక్షిప్త సాయి.



**చింతూరు మార్చి 20. ప్రజాజ్యోతి :** నవోదయ ఆరో తరగతి ప్రవేశాల ఎంట్రన్స్ టెస్టులో చింతూరు మండలం పోలవరం జిల్లా ఎర్రంపేట ఎంపీపీ పాఠశాల కు చెందిన కారం నిక్షిప్త సాయి అనే విద్యార్థిని నవోదయ ఎంట్రన్స్ లకు పరీక్షలు రాయగా డివిజన్ స్థాయిలో 5వ ర్యాంకు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పండా కృష్ణయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థిని మంచిర్యాంకు సాధించడం గొప్ప విషయం అని పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఎస్ఎంసి సభ్యులు తల్లిదండ్రులైన కారం ధారయ్య గంగాభవాని లను అభినందించారు.

# రంజాన్ ఈద్ ముబారక్, శుభాకాంక్షలు తెలిపిన గూటం బాలు యాదవ్




**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 20 :** బనగానపల్లె నియోజకవర్గం ముస్లిం మైనార్టీ సోదరులకు కుటుంబ సభ్యులకు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన గూటం బాలు యాదవ్అనంతరం ఆయన మాట్లాడుతూ ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా అల్లాహ్ మీకు, మీ కుటుంబ సభ్యులందరికి అంతా మంచి చేయాలని, మీ జీవితంలోని అన్ని సమస్యలు తొలగిపోయి ప్రశాంతమైన జీవితాన్ని అల్లాహ్ అందించాలని కోరుకుంటూ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపు తన్న మీ బాలు యాదవ్

# చింతూరులో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్



**చింతూరు మార్చి 20ప్రజాజ్యోతి :** చింతూరు పోలీసులు బుధవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. పోలీస్ ఉన్నతాధికారులైన డిజిపి హరీష్ గుప్తా , పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్డర్ , ఎస్పి బొడ్డు హేమంత్, సిఐ గోపాలకృష్ణ నేతృత్వంలో చింతూరు ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో చింతూరులోని సంత మార్కెట్ లోను, చింతూరు శబరి ఒడ్డు లోని ప్రతి ఇంటిని సందర్శించి,కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆధార్ కార్డులు సేకరించారు. ఇంట్లో ఉండే జనాభా ఎంత ? ప్రతి ఇంట్లో అద్దెకు ఎవరు ఉంటున్నారు ? మొదలగు వివరాలు సిబ్బందితో సేకరించారు. చత్తీస్గఢ్, ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దు పోలీస్ స్టేషన్ అవడంతో, గంజాయి అక్రమ రవాణా, కొత్త వ్యక్తుల గురించి ఆరా తీశారు. అలాగే సి బుక్కు లేని ద్విచక్ర, ఆటో, తదితర వాహనాలు గురించి వివరాలు సేకరించారు. కొత్త అపరిచిత వ్యక్తుల వివరాలు, వేలి ముద్రలు కూడా సేకరించారు. ఈ కార్యక్రమంలో ,ఎస్ఐ రమేష్, తో పాటు,ఎ ఎస్ఐ దొర, మల్లికార్జున్, పోలీసు సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి వైభవంగా వడిబియ్యం సమర్పించిన ఆర్యవైశ్యులు...



**చాగలమర్రి , మార్చి 20(ప్రజాజ్యోతి న్యూస్);** మండల కేంద్రమైన చాగలమర్రిలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో ప్రతి శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు జరిపి ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యములో వడిబియ్యం సమర్పిస్తారు. ప్రధాన అర్చకులు పుల్లేటికుర్తి రాధాకృష్ణ ఆధ్వర్యములో అమ్మవారికి విశేష పూజలు జరిపి దశధీప హారతులు ఇచ్చారు. ఉభయదారులుగా యల్లంపల్లె రవికిరణ్ ధర్మపత్ని వెంకటలక్ష్మి , రవితేజ ధర్మపత్ని శ్రావణి , వంశీ ధర్మపత్ని గీతాంజలి పాల్గొన్నారు.మహిళల ఆధ్వర్యములో అమ్మవారి యందు లలిత సహస్రనామ స్తోత్రాలు పటించారు. అమ్మవారి రథాన్ని ఆలయం చుట్టూ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు , కమిటీ సభ్యులు , పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయరాదు

## - మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 20 (ప్రజా జ్యోతి) :** బద్వేల్ పట్టణంలో పరిశుభ్రతను కాపాడేందుకు బహిరంగ ప్రదేశాలలో ఉమ్మివేయరాదని మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి, మున్సిపల్ సిబ్బంది శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యంగా నాలుగు రోడ్ల సెంటర్ వద్ద జమ అయ్యే భవన నిర్మాణ కార్మికులు గుట్కా, పాన్ మసాలాలు నమిలి ఎక్కడపడితే అక్కడ ఉమ్మివేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని తెలిపారు.ఈ చర్యల వల్ల వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని హెచ్చరిస్తూ, అలాంటి చర్యలను వెంటనే నిలిపివేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన వారికి జరిమానా విధించబడుతుందని స్పష్టం చేస్తూ, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 20 (ప్రజా జ్యోతి) :** బ్రహ్మంగారి మఠం వద్ద గల మునిసిపాలిటీ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి శుక్రవారం పరిశీలించారు.ప్లాంట్‌లో జరుగుతున్న నీటి శుద్ధి ప్రక్రియను పరిశీలించి, క్లోరిన్ టెస్ట్ చేసి తగిన మోతాదులో ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, ప్రజలకు శుద్ధి చేసిన తాగునీటిని నాణ్యంగా అందించాలని ఆదేశించారు.ప్లాంట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు.

# చెప్పాడంటే మాట తప్పకుండా చేస్తాడంతే యువత కలల సారథి నారా లోకేష్

## 1060 పోస్టుల ద్వారా నిరుద్యోగ యువత కళ్ళల్లో ఆనందం నింపిన నారా లోకేష్

### గాజుల ఖాదర్ బాషా.
### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి
### కుప్పం పరిశీలకులు



**రాయచోటి మార్చి 20 ప్రజా జ్యోతి :** ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్ ద్వారా నోటిఫికేషన్లకు షెడ్యూల్ ఇచ్చిన విద్య విలువలు తెలిసిన మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు గారు ఒక్కరే అనిగాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు శుక్రవారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు కల్పిస్తానని యువతకు మాయమాటలు చెప్పి మోసం చేశారని కేవలం న్యూ ఇయర్ క్యాలెండర్ లు ఒక్కటే రిలీజ్ చేశారని తీవ్రంగా దుయ్యబట్టారు 34 లక్షల మంది యువత భవిష్యత్తు గత పాలనలో నాశనం అయిపోయిందని తెలిపారు పరిశ్రమలు కూడా వైసిపి నాయకులుచేసిన దౌర్జన్యాల వల్ల ఆంధ్ర రాష్ట్రం నుండి తరలిపోయి ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయారని చంద్రబాబు పాలన యువతకు అండగా ఉండాద ని తెలిపారు గత ప్రభుత్వంలో యువత భవిష్యత్తు పూర్తిగా నాశనం చేశారని చెప్పారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి పై నమ్మకంతో ఈరోజు ఆంధ్ర రాష్ట్రంలో పరిశ్రమల జాతర నెలకొన్నదని తెలిపారు పారిశ్రామికవేత్తలు ఎంతో ఆశక్తితో ఆంధ్ర రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు.

# ప్రజలకు నిత్యం వైద్య సేవలు అందుబాటులో

## స్మార్ట్ హాస్పటల్ చైర్మన్ మూర్తి






**తాళ్లపూడి, మార్చి 20,ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం ప్రక్కిలంక టి జంక్షన్ వద్ద గల శ్రీనివాస స్మార్ట్ హాస్పిటల్ ను స్థాపించి 2 వసంతాలు పూర్తి చేసుకుని 3 వ వసంతంలోకి అడ్డుపెట్టిన సందర్భంగా హాస్పిటల్ ప్రాంగణంలో వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా హాస్పటల్ అధినేత మూర్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యరంగంలో సేవలు అందించాలని ఉద్దేశంతో హాస్పటల్ ను స్థాపించడం జరిగింది అన్నారు స్థాపించినప్పటి నుంచి ప్రజలకు అనేక విధాలుగా నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎటువంటివంటి రాజీ పడకుండా అనేక సవాళ్లను ఎదుర్కొంటూ రోగులపై అధికంగా ఆర్థిక భారం వేయకుండా తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలను అందించమన్నారు. ఎల్లవేళలా 24/7 మా హాస్పిటల్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు అలాగే ఈ సేవలు అందించడంలో హాస్పటల్ సిబ్బంది ఎంతో అంకితభావంతో పనిచేశారన్నారు ఈ హాస్పటల్ అభివృద్ధికి సహకరించిన ప్రజలకు, గ్రామీణ వైద్యులకు, ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ చరణ్, డాక్టర్ భవ్య, ఆర్ఎంపీలు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు

# కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ కార్యాలయంలో ఉగాది సంబరాలు



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మార్చి 19 (ప్రజా జ్యోతి) :** బద్వేల్ లోని కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ కార్యాలయంలో 'పరాభవ' నామ సంవత్సర ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతలు పాల్గొని పంచాంగ శ్రవణం విన్నారు. ఈ సందర్భంగా కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి మళ్లీ అద్భుత రాజధానిగా సాకారం కాబోతోందని కల్తీలేని పారదర్శక పాలన ప్రజలకు అందుతుందని ధీమా వ్యక్తం చేశారు. సిద్ధాంతి సత్యనారాయణ చెప్పినట్లుగానే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, లోకేష్ బాబు ఆధ్వర్యంలో విద్యావ్యవస్థ బలోపేతం అవుతుందని ఆకాంక్షించారు. అనంతరం సిద్ధాంతి గారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్యాస్ కొరత లేదు.... ఆందోళన వద్దు: తాసిల్దార్ రమాదేవి




**గుంతకల్లు మార్చి 20 (ప్రజా జ్యోతి):** గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, గ్యాస్ పంపిణీ విషయంలో ఎటువంటి కృత్రిమ కొరత లేదని గుంతకల్లు పట్టణ, మండల వినియోగదారుల ఆందోళన చెందవద్దని తాసిల్దార్ రమాదేవి స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరా పై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను నమ్మ వద్దని ఆమె సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఆమె గుంతకల్లు లోని గ్యాస్ గోడంగులను పరిశీలించారు. వినియోగదారులు గ్యాస్ బుక్ చేసిన వెంటనే సకాలంలో గ్యాస్ ఏజెన్సీ వారు తమ ఇంటి వద్దకే పంపిణీ చేస్తారు. అలా అందజేయని ఎడల ఏజెన్సీ వారిపై కఠిన చర్యలు తీసుకోబడును, కావున ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తాసిల్దార్ రమాదేవి తెలిపారు.

# ఇంటి పట్టాలు ఇవ్వకపోతే స్థానిక సంస్థల్లో ప్రజలతో గ్రామాల్లో అడ్డుకుంటాం

## ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ ఆగ్రహం




**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మార్చి 20 (ప్రజా జ్యోతి) :** పేదల ప్రాథమిక హక్కులైన ఇల్లు, రేషన్ కార్డులు,పింఛన్లు ఇప్పటికీ అనేక మంది అర్హులకు అందకపోవడం దారుణమని, జీవో నెంబర్ 23 ప్రకారం అర్హులైన వారందరికీ బద్వేల్ పట్టణంలో రెండు సెంట్లు ఇంటి స్థలాలు వెంటనే ఇవ్వాలని ఈనెల 24న మంగళవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిడుగు మస్తాన్ మాట్లాడుతూ..బద్వేల్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయం జేవి భవనం నందు శాఖ కార్యదర్శిల, ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ప్రభుత్వం "అందరికీ గృహవసతి" పథకం కింద ఇంటి స్థలాలు ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రత్యేకంగా వార్డు సచివాలయ స్థాయిలో అర్హుల జాబితా కూడా ఇప్పటివరకు సిద్ధం చేయకపోవడం అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. సొంత ఇంటి కోసం పేద, మధ్య తరగతి వర్గాలు పలుమార్లు దరఖాస్తులు ఇచ్చినా, ఎటువంటి స్పందన లేకపోవడం దారుణమన్నారు. అర్హులైన అనేక కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు, వృద్ధాప్య/వితంతు/వికలాంగ పింఛన్లు కూడా మంజూరు చేయకపోవడం వల్ల పేదల జీవితం మరింత కష్టాల్లో పడిందన్నారు. ఈ నేపథ్యంలో పేదల హక్కుల సాధన కోసం ఈనెల 24వ తేదీన బద్వేల్ ఆర్డిఓ కార్యాలయం వద్ద జరిగే ఆందోళనకు పెద్ద ఎత్తున ఇళ్ల స్థలాలకు అప్లై చేసుకున్న వారు, కొత్త రేషన్ కార్డులు పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వారు అందరూ రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పెద్దుల్లపల్లి బాలు. ఏరియా సహాయ కార్యదర్శి ఇమ్మానియేల్ జిల్లా సమితి సభ్యులు పడిగా వెంకటరమణ ఏరియా కార్యవర్గ సభ్యులు విజయమ్మ. నాగేష్. సలోని.మునిరత్నం నాగసుబ్బయ్య ఓబులపతి.రామసుబ్బారెడ్డి. నరసయ్య. రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ యందు గల తిట్టుకో సముదాయం యందు రంజాన్ సేవా కార్యక్రమం

**ఆళ్లగడ్డ మార్చ్ 20 జి మధుసూదన్ రెడ్డి రిపోర్టర్ :** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఈరోజు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆళ్లగడ్డ అసెంబ్లీ ాణూ× అధ్యక్షులు ముక్తార్ గారి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణంలోని టిట్కో గృహాల వద్ద సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా పేద మరియు అవసరమైన వారికి సుమారు 50 బిర్యానీ ప్యాకెట్లు మరియు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా ాణూ× కమిటీ సభ్యుడు జాఫర్ వలి గారు తమ స్వంత ఖర్చు తో నిర్వహించడం విశేషం.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ గారు, ట్రెజరర్ షబ్బీర్ గారు, పంచాయతీ సభ్యుడు ఖాజావలి గారు, అలాగే పార్టీ నాయకులు మరియు క్యాడర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పవిత్ర రంజాన్ మాసంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సోదరభావం, ఐక్యత మరియు మానవత్వాన్ని మరింత బలపరుస్తాయి.

## ఇది ఫేక్, రివిజన్, ప్యాబ్రికేటెడ్ బడ్జెట్

## ఒక్కో కుటుంబంపై రూ.9 లక్షల అప్పుమోపారు

రైజింగ్ తెలంగాణ అంటే నిరుద్యోగంలో రైజింగ్ అవుతున్నాం. ఇది ఫేక్, రివిజన్, ప్యాబ్రికేటెడ్ బడ్జెట్ అని తెలంగాణ జాగృతి నేత కవిత అన్నారు. రైజింగ్ తెలంగాణ అంటే నిరుద్యోగంలో రైజింగ్ అవుతున్నాం. 56 శాతం జనాభా ఉన్న బీసీలకు ఇచ్చింది 4 శాతం నిధులే. తెలంగాణ ఉద్యమకారులను పూర్తిగా విస్మరించారని అన్నారు. ఎంబీసీ మినిస్ట్రీ, ఎంబీసీలో వెనుబడిన కులాలకు కార్పొరేషన్లు అన్నారు. ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఈ రాష్ట్రంలో గిరిజన మంత్రి లేని మొదటి ప్రభుత్వం ఇది. మైనార్టీ మంత్రి కూడా మొన్నటి వరకు లేదు. దీనిపై మేము పోరాటం చేస్తే అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇచ్చారు. కచ్చితంగా లంబాడా మినిస్టర్ ను కూడా నియమించాలని డిమాండ్ చేస్తున్నాంమని అన్నారు. ఇక 22 లక్షల 50 వేల ఇళ్లు కడతామని చెప్పి వాటికి 5,500 కోట్లు మాత్రమే కేటాయించారు. గతే బడ్జెట్ లో 12 వేల కోట్లు కేటాయిస్తే ఈ సారి 7 వేల కోట్లు తగ్గించారు. అందుకే ఇది విజన్ బడ్జెట్ కాదు. రీ విజన్ బడ్జెట్ మాత్రమే అంటున్నా. 20 వేల కోట్లు అప్పులు రీస్ట్రక్చర్ చేసుకునేలా చేశామని ముఖ్యమంత్రి గొప్పలు చెబుతున్నారు. కేంద్రం ఇచ్చే గ్రాంట్ దాదాపు 20 వేల కోట్లు అని గత బడ్జెట్ లో చెప్పారు. వచ్చింది మాత్రం 11 వేల 120 కోట్లు మాత్రమేనని అన్నారు.

## సన్నిధి రమేష్‌కు ఘన సత్కారం

**తిరుమలలో సన్నిధి శరభయ్య మఠం ఏర్పాటు చేయాలి....**

**యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శి పూల వెంకటాద్రి యాదవ్ డిమాండ్...**

**రేణిగుంట** : కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి తొలి దర్శనం మరియు మలి దర్శనం ముగించుకున్న అనంతరం, సన్నిధి రమేష్ మామ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శి పూల వెంకటాద్రి యాదవ్, ధర్మవరం రాజన్న, గడ్డమడుగు రఘురామయ్య, లోకేష్ కలిసి రమేష్ మామ ని ఆత్మీయంగా పలకరించి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.? సమితి జాతీయ కార్యదర్శి పూల వెంకటాద్రి యాదవ్ మాట్లాడుతూ, తిరుమలలో సన్నిధి శరభయ్య పేరిట ప్రత్యేకంగా ఒక మఠాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే టీటీడీ పాలకమండలిలో సన్నిధి యాదవులకు సంబంధించి ఒకరికి శాశ్వతంగా బోర్డు మెంబర్‌గా అవకాశం కల్పించాలని, ఈ మేరకు టీటీడీ బోర్డు తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. స్వామి వారి సేవలో తరతరాలుగా కొనసాగుతున్న యాదవుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మరియు టీటీడీపై ఉందని ఆయన స్పష్టం చేశారు. భక్తిభావంతో పాటు సామాజిక హక్కుల సాధన దిశగా సాగిన ఈ భేటీ ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

## మీ ప్రత్యేకతను చూపినప్పుడే విజయం

**ప్రజాప్రయోజనమే లక్ష్యంగా పని చేయాలి**

**గ్రూప్- 1కు ఎంపికైన వారికి హైడ్రా కమిషనర్ దిశానిర్దేశం**

**హైదరాబాద్** : 'ఎంతో కష్టపడి చదువుకుని గ్రూప్ - 1 ఉద్యోగాలకు ఎంపికయ్యారు. పలు శాఖల్లో అధికారులుగా మీరు విధులు నిర్వహించనున్నారు. మీనే మీ విభాగాల్లో ప్రత్యేకతను చాటాలి. అధికారులపై ప్రజలకు నమ్మకం కలిగేలా మీ చర్యలుండాలి. మీ ప్రతి చర్య పారదర్శకంగా ఉండాలి.. ప్రజాప్రయోజనమే లక్ష్యంగా ఉండాలి. ప్రజలకు పూర్తి అవగాహన ఉంటే.. పరిపాలన సులభమౌతుంది. వారి మద్ధతు కూడా సంపూర్ణంగా అందుతుంది. చరిత్రను ఫాలో అయి.. మీ విభాగాల్లో ఎవరికి వారు కొత్త చరిత్రను సృష్టించాలి ' అని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు అన్నారు. గ్రూప్ -1 కేడర్‌కు ఎంపికైన ఉద్యోగుల శిక్షణ కార్యక్రమంల భాగంగా శుక్రవారం డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో హైడ్రా కమిషనర్ మాట్లాడారు. హైడ్రా కార్యకలాపాలను వివరించారు. ఆదిలో హైడ్రా ఎదుర్కొన్న సవాళ్లను.. వాటిని అధిగమించిన తీరును తెలిపారు. హైడ్రా అంటే ప్రజల్లో పూర్తిగా అవగాహన రావడంతో తాము చేపట్టే కార్యక్రమాలకు పూర్తి స్థాయి మద్ధతు లభిస్తోందన్నారు. సామాజిక మాధ్య మాల్లో గమనిస్తే.. హైడ్రా అంటే ఆదిలో దాదాపు 70 శాతం నెగిటివిటీ కనిపించేది.. ఇప్పుడా శాతం రివర్స్ అయ్యిందన్నారు. 85 శాతం మంది హైడ్రా పట్ల సానుకూల దృక్పథంతో ఉన్నారన్నారు. ఇదంతా ప్రజలకు అర్థమయ్యేలా మన కార్యకలాపాలు సాగించడం.. గ్రౌండ్‌మీద ఫలితాలు చూపించడంతో సాధ్యమైందన్నారు.

## అట్టహాసంగా రాష్ట్రస్థాయి వృషభరాజముల బండలాగుడు పోటీలు

**కోడుమూరు** : పోటీలను ప్రారంభించిన మాజీ కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కోడుమూరు నియోజకవర్గ కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ వల్లేలాంబ దేవి తిరుణాల మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి,కోట్ల కళావతమ్మ జ్ఞాపకార్థం, రాష్ట్రస్థాయి వృషభరాజుల బండలాగుడు పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్ఈసీ సభ్యుడు, మాజీ కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మణిగాంధీ,కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ తో కలిసి ఈ పోటీలను ప్రారంభించారు. ముందుగా కోడుమూరు పాత బస్టాండ్‌లోని కోట్ల సర్కిల్ నుంచి వల్లేలాంభదేవి ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. అనంతరం ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర స్థాయి పోటీలు కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భారీగా ప్రజలు తరలి వచ్చి పోటీలను తిలకించారు. హోరాహోరీగా సాగుతున్న ఈ పోటీలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. పల్లె సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబంగా ఈ పోటీలు నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి వ్యవసాయ రంగానికి అపార ప్రాధాన్యం ఇచ్చారని గుర్తుచేశారు. రైతుల సంక్షేమం కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలు ఇప్పటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. అదే బాటలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి కూడా రైతులకు అండగా నిలిచి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ, గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం ద్వారా సంప్రదాయాలను కాపాడుకోవడం ఎంతో అవసరమని చెప్పారు. రైతు కుటుంబాలకు ఉత్సాహం నింపే ఈ తరహా కార్యక్రమాలు సమాజానికి ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. మళ్లీ జగనన్న పాలన రావాలని ఆకాంక్షిస్తూ నాయకులు,కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు,భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ముస్లింలకు తోఫా పంపిణీ

**హన్మకొండ** : శుక్రవారం నాడు మైనార్టీ కాలనీ మసీద్ మరియు ఖేల్ మహీంద్రా నగర్ మసీద్ మరియు దేశ పేట మసీదుల దగ్గర గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగినది. పవిత్ర మాసం రంజాన్ పండుగ సందర్భంగా ఈద్ ముబారక్ శుభాకాంక్షలు రూపకంలో ఈద్ క తోపా కిట్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ అధ్యక్షులు బాసాని కరుణాకర్, మహిళా అధ్యక్షురాలు దత్తా నీరజ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూలూరి శ్రీధర్ గౌడ్, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ మైనార్టీ కాలనీ మహ్మదాన్వర్ కాజా మియా , షేక్ అబ్దుల్ రషీద్, మహమ్మద్ సద్దాం, బియ్యబాని, షేక్ అమ్జాద్ తదితరులు పాల్గొన్నారు

## మధు పార్క్ వాసుల అందోళన

**హైదరాబాద్** : రాష్ట్ర ప్రభుత్వం మూసి రివర్ ఫ్రంట్ ను నిర్మించేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకోంది. మూసి రివర్ ఫ్రంట్ కు బఫెర్ జోన్ ఆనుకొని ఉన్న ఇళ్లకు నోటీసులు జారి చేసింది. ఇల్లు కోల్పోతున్న బాధితులు ఆందోళన బాట పట్టారు. మధు పార్క్ అపార్ట్మెంట్ వాసులు మూడు రోజుల రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ప్రజల జీవన హక్కులను చూడాలని అందుకు ప్రత్యామ్నాయ మార్గాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. మూసి సుందరికరణకు మేము అడ్డం కాదు మూసి ప్రక్షాళన చేయండి మా ఇళ్లను మాత్రం కూల్చివేయకండి మూసి ప్రక్షాణాలతో మమ్మల్ని రోడ్డుపాలు చేయొద్దంటూ ప్లే కార్డ్స్ పెట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్నారు మధుపర్ బ్రిడ్జ్ అపార్ట్మెంట్ వాసులు వెంటనే ఇల్లు కాల్చేయాలని అధికారుల నుంచి నోటీసులు అందాయని అందుకు నిరసనగా శాంతియుతంగా మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్ ఎదురుగా చిన్న పెద్దలతో కలిసి ప్లేకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్నారు.

# గోల్డెన్ సర్వే ఏమయిందో ప్రజలకు తెలియజేయాలి

**- సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్**



**బ్రహ్మంగారిమఠం మార్చి 20 (ప్రజా జ్యోతి)** : రీసర్వేలో అడ్డగోలుగా అక్రమ ఆన్లైన్ చేసిన రీసర్వే మరియు రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెద్దులపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండలంలో గత ప్రభుత్వంలో జరిగిన రీసర్వేలో ముడమాల గ్రామ రెవెన్యూ పొలం నందు ఒక ఎస్సీ మహిళ తనకు ఆమె తల్లిదండ్రులు దరదాత్తంగా ఇచ్చిన భూమిని రీసర్వే లో వేరొక వ్యక్తికి ఆన్లైన్ చేసారు. విషయం తెలుసుకున్న మహిళ అనేకమార్లు రెవెన్యూ కార్యాలయం చుట్టూ అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ రెవెన్యూ అధికారులు ఆమెకు సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారు. తల్లిదండ్రుల ద్వారా దానంగా పొందిన దోర్నాల రాజేశ్వరి కి చెందిన భూమి రి సర్వే తర్వాత కబ్జాదారునికి ఏవిధంగా ఎక్కించారు. అని అయన ప్రశ్నించారు. రికార్డులు పరిశీలించకుండా చేతివాటం ప్రదర్శించిన రెవెన్యూ అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా గోల్డెన్ సర్వే పేరుతో గత అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ప్రతి సర్వే నంబర్ ను క్షుణ్ణంగా పరిశీలించిన రెవెన్యూ అధికారులు ఎంత భూమి కబ్జాకు గురైందని గుర్తించారు? ఎంత భూమి ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకున్నారు? కబ్జా నుండి స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూమికి చెందిన సర్వే నెంబర్లు తో గ్రామ సచివాలయాల వారీగా సచివాలయాలలో నోటీస్ బోర్డులలో ప్రదర్శించాలి. ప్రజలకు ఎంత భూమి కబ్జాయింది! ఎంత భూమి స్వాధీనం చేసుకున్నారు? అనేది ప్రజలకు తెలియజేయాలి. మూడు నెలలవుతున్న గోల్డెన్ సర్వే ఏమైందో తెలియడం లేదని అయన ఆరోపించారు. ఈ గోల్డెన్ సర్వే ఏమైందో ప్రజలకు అధికారులు తెలియజేయాలని ఆయన కోరారు. అదేవిధంగా నాగిశెట్టిపల్లె రెవెన్యూ పొలంలో సర్వేనెంబర్ 5 నందు గతంలో అసైన్మెంట్లో ఎస్సీలకు పట్టాలు ఇవ్వడం జరిగింది. దీనిని కొంతమంది భూ అక్రమణదారులు కబ్జా చేసి అక్రమంగా ఆన్లైన్ చేసుకున్నారు. ఈ సర్వే నంబరు అసైన్మెంట్ రికార్డు పరిశీలించి ఎస్సీలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా 139, 140 సర్వే నెంబర్లలో ప్రభుత్వ రికార్డులలో చుక్కల భూమిగా ఉంది. దీనిపైన కొంతమంది భూకబ్జాదారులు కన్నేసి ఆక్రమించుకుంటున్నారు. ఈ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 24వ తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన ఇల్లు, ఇళ్ల స్థలాలు, సాగుభూమి ఇవ్వాలని చేపట్టిన నిరసన ప్రదర్శనను బ్రహ్మంగారిమఠం మండలంలోని పేదప్రజలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తక్షణమే రీసర్వేలో అడ్డగోలుగా ఆన్లైన్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా గోల్డెన్ సర్వే ఏమైందో ప్రజలకు తెలియజేయాలి. లేనిపక్షంలో పేదల పక్షాన భూ బాధితుల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా భవిష్యత్ పోరాటాలకు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు.

## ఇచ్చిన ప్రతీ హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చుతుంది

# నిరుద్యోగులకు పెద్దన్నలా లోకేష్

**జాబ్ క్యాలెండర్ విడుదలపై హర్షం వ్యక్తం చేసిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**




**గుంతకల్లు మార్చి 20 (ప్రజా జ్యోతి)**: రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఇచ్చిన ప్రతీ హామీని కూటమి ప్రభు త్వం తప్పకుండా నెరవేర్చు తుందని ఎమ్మెల్యే గుమ్మనూ రు జయరాం స్పష్టం చేశారు. ఉగాది పర్వదినాన్ని పురస్క రించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2026 సంవత్సరా నికి సంబంధించిన జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయడం పట్ల శు క్రవారం ఆయన క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సంబంధించి వివిధ శాఖల వారీగా స్పష్టమైన షెడ్యూల్‌ను విడుదల చేయ డం ద్వారా ప్రభుత్వం నిరు ద్యోగ యువతకు భరోసా కల్పించిందని తెలిపారు. ఈ జాబ్ క్యాలెండర్ వల్ల అభ్యర్థు లకు ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావడానికి అవకాశం లభిస్తుందని అన్నారు. విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ యువగళం పాద యాత్ర సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయడం ద్వారా నిరుద్యోగు లకు పెద్దన్నలా వ్యవహరిస్తు న్నారని ఎమ్మెల్యే కొనియాడా రు. యువత భవిష్యత్తు పట్ల ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ఒకవైపు రాష్ట్రానికి ప్రైవేట్ పెట్టు బడులను ఆకర్షిస్తూ ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుండగా, మరోవైపు ఖాళీ గా ఉన్న ప్రభుత్వ ఉద్యోగా లను భర్తీ చేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశా లు మరింత విస్తరించనున్నా యని తెలిపారు. జాబ్ క్యాలెం డర్‌ను పారదర్శకంగా, సమ యపాలనతో అమలు చేయా లని ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమని, ఇది నిరుద్యోగ యువతలో నమ్మ కాన్ని పెంపొందిస్తుందని అన్నారు. గత ంలో ఉద్యోగాల విషయంలో ఏర్పడిన అని శ్చితిని ఈ నిర్ణయం తొలగిస్తుం దని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వం వివిధ రంగాల్లో ఉద్యోగావకాశాలు సృష్టిం చేందుకు కృషి చేస్తోందని, మొత్తం మీద లక్షలాది ఉద్యోగాలు మరియు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నా యని తెలిపారు. యువత ఆశలకు అనుగుణంగా పనిచేస్తున్న ఈ ప్రభుత్వం, భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిం చేందుకు కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నిరుద్యోగ యువత ఈ జాబ్ క్యాలెండ ర్‌ను సద్వినియోగం చేసుకుని తమ లక్ష్యాలను సాధించుకో వాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం మండల స్థాయి అధికారి

# గ్రీవెన్స్‌కు హాజరు కావాల్సిందే

**నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు .**

**జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

**పిజిఆర్ఎస్‌కు 43 అర్జీలురెవెన్యూ క్లినిక్‌కు 9 అర్జీలు**



**పాడేరు** : సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 43, రెవెన్యూ క్లినిక్ కు 9 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ , ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్, ఇంచార్జి ఆర్డీఓ లోకేశ్వరావు లతో కలసి సంయుక్తంగా వివిధ మండలాల, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత భూ సమస్యలను తక్షణమే పరిష్కరించుటకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నందు ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ ని నిర్వహించడం జరుగుతుందని మండల రెవెన్యూ అధికారులు, డిప్యూటీ తాసిల్దారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,సర్వేయర్లు,విలేజి రెవెన్యూ ఆఫీసర్లు సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉంటారని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఫిర్యాదులను స్వీకరించడం, పరిష్కరించడం జరుగుతుందని కొన్ని రకాల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడం, పరిష్కరం కానీ ఫిర్యాదులను ఎంత గడువు గడువులోగా పరిష్కరిస్తారో తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం మండల స్థాయిలో ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదిక నిర్వహిం చాలని ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని అలా లేని ఎడల వారిపై తగు చర్యలు ఉంటాయని తెలిపారు. మండల స్థాయిలో వచ్చే అర్జీలను మండల్ స్థాయి లోనే పరిశీలించినట్లయితే, జిల్లాస్థాయిలో ప్రజా ఫిర్యాదులు తగ్గుతాయని తద్వారా వాటిని వెంటనే పరిష్కరించగలరని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధుల నుండి వచ్చే గ్రీవెన్స్ ను కూడా నిర్ణీత గడువులోపు అర్జీ దారంతో మాట్లాడే సమస్యను పరిష్కారించి, గ్రీవెన్స్ హోటల్ లో అప్లోడ్ చేసి ఫిర్యాదును క్లోజ్ చేయాలన్నారు. అప్పుడు మాత్రమే పోర్టల్లో పెండింగ్ లేకుండా ఉంటుందని లేకుంటే పదేపదే అప్లికేషన్ రిపీట్ అవుతుందని తెలియజేశారు. గ్రీవెన్స్ లో అర్జితాలు ఇచ్చే అర్జీలు పూర్తిగా పరిశీలించి సంబంధిత శాఖకు పంపే విధంగా చూడాలన్నారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకో వాలని,అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి ఓవవనీబజీఎ.జీజూ.ణనీల.తిని (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదిం చవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే సమస్యలపై ప్రభుత్వం ప్రత్యక్ష పర్యవేక్షణ చేస్తుందని ఐవి ఆర్ ఎస్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలను తీసుకుంటుందని, ప్రజల యొక్క ఫిర్యాదులు పరిష్కరించి వారి యొక్క సంతృప్తి స్థాయిలు పెంచాలని, ఈ ప్రక్రియలో జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి ఏ స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు కార్యాల యాల నుంచి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయో ఆ స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాల పరిధిలో ఉన్నటువంటి ఫిర్యాదుదారులు లతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సమస్య ఎందుకు పరిష్కారం కాదో బాధ్యతగా ఫిర్యాదు దారుణకు వివరించాలన్నారు. ప్రత్యేకంగా భూ సంబంధిత సమస్యలపై వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ వహించేటప్పుడు కచ్చితంగా ఫిర్యాదు దారుని భూ రికార్డులను తనిఖీ చేయాలని, ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారంతో క్రోడీకరించి సమస్యలను పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడాలన్నారు. మండల స్థాయి అధికారులు సమస్యలను పరిష్కరించుటలో కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు. పిర్యాధుదా రునితో మర్యాద పూర్వకముగా వ్యవహరించాలని, ఫిర్యాదును ముగించుటలో ఎటువంటి అత్యుత్సాహం ప్రదర్శించరాదని, విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,